# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 8 | నవంబర్ | 2024 | పేజీలు : 19




## మేడపైన గంజాయి మొక్కల పెంపకం

నిర్వాహకున్ని అరెస్ట్ చేసిన యాంటీ డ్రగ్స్ టీం



2 లో

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి



సన్న రకంపై విస్తృత ప్రచారం చేయాలి

మంత్రి శ్రీధర్ బాబు

కొనుగోలు కేంద్రాల ప్రారంభం

భూపాలపల్లి సూర్య ప్రతినిధి (మల్హర్) నవంబర్ 07 మేజర్ న్యూస్: ఈ వ్యవసాయ సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దాన్యం కొను గోలు పూర్తి చేయాలని రాష్ట్ర, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. గురువారం మల్హర్ మండలం, కొండంపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ధాన్యం కొనుగోలు

మిగతా 2లో..



## మామునూర్ ఎయిర్ పోర్ట్‌కు

# రంగం సిద్ధం

ప్రయాణాలు, కార్గో సర్వీసులు అందించే దిశగా ఎయిర్ పోర్ట్ అభివృద్ధి

అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

వరంగల్ ప్రతినిధి నవంబర్7 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ మామునూర్ ఎయిర్ పోర్ట్ అభివృద్ధి కి కాంగ్రేస్ ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుందని అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,ఎంపి కడియం కావ్య,ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి,కేఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి,మేయర్ గుండు సుధారాణి,వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద కలిసి మామునూర్ ఎయిర్ పోర్ట్ ప్రాంతాన్ని సందర్శించి ఎయిర్ పోర్ట్ అభివృద్ధి కి సంబంధించి పలు విషయాలను మంత్రి సురేఖ వారితో చర్చించారు

మిగతా 2లో..

## తెలంగాణ ప్రజల

# నెత్తురు తాగిన బీఆర్ఎస్

- -బీఆర్ఎస్ అరాచకాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి
- -తప్పకుండా రైతు భరోసా అమలు చేస్తాం
- -ధరణి పేరుతో బీఆర్ఎస్ నేతలు కబ్జాలు చేశారు
- -త్వరలో కొత్త రెవెన్యూ చట్టం తీసుక వస్తాం
- -మామునూరు ఎయిర్ పోర్ట్‌లో విమానాలు దించుతాం
- -వరంగల్‌ను రెండో రాజధానిగా చేసి తీరుతాం

కేసీఆర్ కాళ్ళు పట్టుకున్న ఉమ్మడి ఖమ్మం ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు

-తొర్రూరు సభలో రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



మహబూబాబాద్ సూర్య జిల్లా ప్రతినిధి,నవంబర్7: తెలంగాణ ప్రజల నెత్తురును బీఆర్ఎస్ దోచుకుందని రెవెన్యూ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమన్ల తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్, బట్టు నాయక్ ప్రమాణ

మిగతా 2లో..




## నేటి నుండి నిట్ లో టెక్నోజియాన్-24

ముఖ్య అతిథిగా డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్ హాజరు

4 లో

భద్రకాళి చెరువు నీటిని సాఫీగా విడుదల చేసేందుకు

## అన్ని చర్యలు తీసుకుంటున్నాం

హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

8 లో





## రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

మొదటి పేజీ తరువాయి..

కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సన్న రకం ధాన్యం క్రింద ఏ రకం ధాన్యాన్ని పరిగణిస్తున్నామనే అంశంపై రైతులకు స్పష్టంగా తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దొడ్డు రకం, సన్న రకం తేడాను స్పష్టంగా తెలియజేసేలా కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, క్షేత్రస్థాయి సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లాలో ఉన్న మిల్లుల నుంచి బ్యాంకు గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ ఆఫిడవిట్ తీసుకొని ధాన్యం కేటాయింపులు చేయాలని తెలిపారు. రైస్ మిల్లర్లు తాలు పేరుతో రైతులకు కోతలు పెట్టొద్దని పేర్కొన్నారు.సన్న రకం దాన్యంపై ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ అర్హులైన ప్రతి రైతుకు అందాలని అన్నారు. జిల్లా సరిహద్దులో పటిష్ఠ పర్యవేక్షణ చేయాలని ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం మన జిల్లాకు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలనిఅన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించామని తెలిపారు. సమగ్ర కార్యచరణ అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గతంలో ఖమ్మం జిల్లాలో 236 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉంటే ప్రస్తుతం 323 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన వేయింగ్, తేమ పరిశీలించే పరికరాలు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. మన జిల్లా సరిహద్దులో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులు 24 గంటలపాటు తనిఖీ చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. మిల్లర్లతో సమావేశం నిర్వహించి బియ్యం అప్పగించిన వెంటనే బ్యాంకు గ్యారంటీలు విడుదల చేస్తామని సమాచారం అందించామని, బ్యాంకు గ్యారంటీ ఇచ్చేందుకు జిల్లాలో మిల్లర్లు అంగీకరించారని తెలిపారు. ధాన్యం రవాణాకు కేటాయించిన వాహనాలు ఇతర పనులకు వినియోగించకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయితే ప్రకాష్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఎస్వో శ్రీనాథ్, డిఎం కనక శేఖర్, డీసీవో వాలియా నాయక్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మేడపైన గంజాయి మొక్కల పెంపకం

### నిర్వాహకున్ని అరెస్ట్ చేసిన యాంటీ డ్రగ్స్ టీం



వరంగల్ క్రైమ్, నవంబర్ 7, సూర్య న్యూస్ : ఇంటి మేడ పైన గంజాయి మొక్కల పెంపకాన్ని గృహ పరిశ్రమగా ప్రారంభించి చివరికి ఓ వ్యక్తి పోలీసులకు చిక్కి కటకటాల పాలయ్యాడు. వివరాల్లోకి వెళితే వరంగల్ శివనగర్ ప్రాంతానికి చెందిన పల్లెబోయిన కుమార్ సులభంగా డబ్బు సంపాదనతో పాటు తన అవసరాల కోసం ఏకంగా ఒక గృహ పరిశ్రమ తరహాలో నిందితుడు తన ఇంటి మేడ పైనే పూల కుండీల్లో గంజాయి మొక్కల పెంపకం చేపట్టాడు. గురువారం యాంటీ డ్రగ్స్ టీం పోలీసులకు పక్క సమాచారం రావడంతో పోలీసులు మత్తు పదార్థాలను పసిగట్టే పోలీస్ జాగిలంతో మేడ పైన గంజాయి మొక్కలను గుర్తించి వాటి స్వాధీనం చేసుకోవడంతో పాటు ఇంటి యాజమాన్ని గంజాయి మొక్కల పెంపకం చేపట్టిన నిందితుడిని మీల్స్ కాలనీ పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా యాంటీ డ్రగ్స్ టీం ఇంచార్జి ఇన్స్పెక్టర్ సురేష్ మాట్లాడుతూ ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు రహస్యంగా గంజాయి లాంటి మత్తు పదార్థాలను అక్రమ రవాణా చేసినా, విక్రయించినా వినియోగిస్తున్న తక్షణమే 8712584473 సెల్ నంబర్ కు సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గొప్యంగా ఉంచుదామని పేర్కొన్నారు. తనిఖీల్లో ఆర్ఐ శివ కేశవులు, ఆర్ ఎస్ఐ పూర్ణ చంద్రా రెడ్డి , ఎస్ఐ చాంద్ పాషా, ఏఎస్ఐ సాంబయ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# మామునూర్ ఎయిర్ పోర్ట్‌కు రంగం సిద్ధం



మొదటి పేజీ తరువాయి..

అనంతరం నక్కలపెల్లి, గుంటురుపల్లి, గాడిపెల్లి గ్రామాల్లోని ఎయిర్ పోర్ట్ భూములను ఎంపి,ఎమ్మెల్యే, మేయర్,కలెక్టర్ లతో,సంబంధిత అధికారుల తో కలిసి పరిశీలించారు.అనంతరం ఎయిర్ పోర్ట్ కు భూములు ఇస్తున్న రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ భూములు కోల్పోతున్న రైతులకు ఏలాంటి అన్యాయం జరగదని వారికి అన్ని విధాల న్యాయం చేస్తామని అన్నారు.అలాగే మామునూరు ఎయిర్ పోర్టు అభివృద్ధి కి తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని అన్నారు.దీనితో వరంగల్ నగరం మరింత అభివృద్ధి కి అడుగులు పడుతున్నాయని మంత్రి సురేఖ తెలిపారు. అంతేకాకుండా వరంగల్ లో వ్యాపార రంగం రాకపోకలకు, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు కు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.వరంగల్ నగర పురోభివృద్ధి పై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని ముమ్మాటికి వారి చొరవ తో ఎన్నో సంవత్సరాలుగా నగర ప్రజలు ఎదురు చూస్తున్న మామునూర్ ఎయిర్ పోర్ట్ కళ ను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తుందని మంత్రి కొండా సురేఖ అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజల నెత్తురును నెత్తురు తాగిన బీఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి..

స్వీకారోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.ఏడు లక్షల పంతొమ్మిది కోట్లు అప్పు ఉన్న రైతు సంక్షేమం కోసమే కృషి చేస్తున్నామన్నారు.ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ ఉచిత విద్యుత్తు ఉచిత బస్ సర్వీసు అందిస్తున్నామన్నారు. పదేళ్లలో చేసిన అప్పుకు వడ్డీ చెల్లిస్తూ అభివృద్ధి చేస్తుంటే బదనం చేస్తున్నారన్నారు.గుడ్డ కాల్చి మీద వేసే పనిలో బావా బామ్మర్దులు ఉన్నారని తాము చేసిన సర్వేల్లో 6వేవ ఎకరాల భూమిలో 25వందల ఎకరాల భూమికి పింక్ బినామీలకే రైతు బంధు వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకునెల రోజుల్లో స్మార్ట్ కార్డు అదే ప్రభుత్వ పథకాలకు అర్హత కార్డు గా ఉంటుందన్నారు.రూ.1,52,000 టెండర్లు పిలిచి 82,000 ఇండ్లు పూర్తి మొండి గోడలతో దర్శనం ఇది కేసీఆర్ పాలనకు నిదర్శనం ఇదే నా డబల్ బెడ్ రూమ్ పథకమని విమర్శించారు.రైతు సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం నెల రోజుల్లో పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. దొరల కోసం తీసుకువచ్చిన ధరణి అండతో కబ్జాలు చేశారన్నారు.నెల రోజుల్లో ధరణి ప్రక్షాళన చేస్తామని, ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటున్నామన్నారు.ఎట్టి పరిస్థితుల్లో రైతుబంధు తీసివేయం ఇచ్చిన హామీలకు కట్టుబడి అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటూ సంక్షేమాన్ని ముందుకు తీసుకుని వెళ్తున్నామన్నారు. పేద విద్యార్థుల కోసం 40% మెస్ చార్జీల పెంపు చేశామన్నారు. దీపాలు తర్వాత బాంబులకు ఎందుకు ఉలిక్కి పడుతున్నారు. గుమ్మడి కాయల దొంగ ఎవరు అంటే భుజాలు తరుముకున్నట్టు ఉందన్నారు. బాంబులేవీ అంటున్నారు వారికి టపాసుల శబ్దం వినపడడం లేదా అని ప్రశ్నించారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని,తప్పు చేసాము అనుకుంటే సరెండర్ కావాలన్నారు.వరంగల్లు అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని,వరంగల్ జిల్లా మామునూరులో ఎయిర్ పోర్ట్ కు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.

### నేను కేసీఆర్ కాళ్ళు పట్టుకున్నా..!!

దొంగ చాటుగా ఎవరి కాళ్లు పట్టుకోను పట్టుకోలేదన్నారు. ఖమ్మం జిల్లాలో తాను పార్టీలో చేరుతున్నప్పుడు తనలక్షలాది కార్యకర్తల సమక్షంలో నీవు పక్కన ఉండగానే నీ తండ్రి కాళ్లు పట్టుకున్నట్లు కెటిఆర్ కు సభ ముఖంగా సూచించారు.అంతే తప్ప ఏ అంబానీ కాల్లో, ఇంకెవరి కాళ్ళో నాలుగు గోడల మధ్య పట్టుకోవాల్సిన అవసరం ఇప్పుడు గాని, భవిష్యత్తులో గాని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఉండదన్నారు.తండ్రిలాభావించి కాళ్లు పట్టుకుంటే నువ్వు, నీతండ్రి, మీ..కుటుంబం తడిగుడ్డతో నన్ను నా..వెంట ఉన్న లక్షలాదిమంది ప్రజల గొంతుకోయాలని ప్రయత్నిస్తే గడిచిన ఎన్నికల్లో ఖమ్మం జిల్లా ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్పారన్నారు. పదవి పోవడంతో పాదయాత్రలు అంటూ తిరుగుతున్నారని , పదేళ్లలో ప్రజలు మీ కార్యకర్తలు నాయకుల సమస్యలు గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. సమావేశంలోడోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి , భూక్యా నాయక్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య , పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ అనుమాన ఝాన్సీ రాజేందర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# చెల్పూర్ పశువైద్యశాలకు తాళం

**పశువులకు అందని వైద్యం**

**అందుబాటులో లేని వైద్యుడు**



**వైద్యశాల నిర్వహణపై రైతుల ఆగ్రహం**



గణపురం (రూరల్) నవంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య: చెల్పూర్ పశువైద్యశాలకు గ్రహణం పట్టింది అడిగే వారెవరు లేకపోవడంతో వారికి వారే సెలవు ప్రకటించుకున్నారు. గురువారం కనీసం ఆస్పత్రి తాళం కూడా తీయలేదు. దీంతో వైద్యశాలకు వచ్చే రైతులు ఏమీ చేయలేక నిస్సహాయ స్థితిలో వెనుతిరిగి వెళ్తున్నారు. వాగవతలి గ్రామాల ప్రజల పశువులకు వైద్య సేవలు అందించేందుకు గాను ఏర్పాటు చేసిన పశు వైద్యశాల రైతులకు ఉపయోగపడటం లేదు. సుమారు 15 గ్రామాల రైతులకు ఈ పశు వైద్యశాల అందుబాటులో ఉండాల్సి ఉండగా సదర్ వైద్యుడు అందుబాటులో లేకపోవడం వల్ల సకాలంలో పశువులకు వైద్యం అందడం లేదు. వైద్య సేవల కోసం వచ్చిన రైతులు సంబంధిత డాక్టర్ కు ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తడం లేదు కనీసం సమాధానం చెప్పే వారే కరువయ్యారు. చెల్పూర్ పశువుల ఆసుపత్రి నిర్వహణపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులు స్పందించి నిర్వహణపై దృష్టి సారించి పశువైద్యం అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

## తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొండబత్తిని జగదీశ్వర్



నర్సింహులపేట నవంబర్ 7 సూర్య మేజర్ న్యూస్: తెలం గాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మహబూ బాబాద్ జిల్లా నర్సింహుల పేట మండల కేంద్రానికి చెందిన కొండబత్తిని జగదీశ్వర్ జగదీశ్వ ర్ఎంపిక అయ్యారు. గత దశాబ్ద కాలంగా సంఘం అభ్యున్నతికి కృషి చేస్తూ పద్మశాలి ల హక్కుల సాధనకు కృషి చేస్తున్న ఆయనకు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం స్టేట్ కమిటీలో స్థానం కల్పించింది. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ తన ఎంపిక కు సహరించిన, రాష్ట్ర అధ్యక్షులు వల్లకంటి రాజ్ కుమార్, జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణ, కోశాధికారి పెండెం రమేష్ లతో పాటు మహబూబాబాద్ జిల్లా, నరసింహుల పేట పద్మశాలి ప్రతినిధులకు, కులస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలి సంఘం అభ్యున్నతికి కృషి చేస్తానని జగదీశ్వర్ తెలిపారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, నవంబర్ 07 ,మేజర్ న్యూస్: సమగ్ర కుటుంబ సర్వే కు ప్రజలందరూ సహకరించాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. గురువారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ను చేపట్టిందన్నారు. సర్వే ప్రక్రియలో భాగంగా జిల్లాల్లో ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు ఇంటింటి జాబితా రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 9 నుంచి సమగ్ర ఇంటింటి సర్వే నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుందని, 18వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. జిల్లాలో ఈ సర్వేకు నోడల్ అధికారిగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, పర్యవేక్షణ అధికారిగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ లు వ్యవహరిస్తారని పేర్కొన్నారు. సర్వే పట్ల జిల్లా యంత్రాంగం ఎంతగానో శ్రమిస్తున్నారని తెలిపారు. సర్వే ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని, అందు కోసం మూడంచెల పర్యవేక్షణ టీమ్ లను నియమించినట్లు చెప్పారు.ఇందులో భాగంగా ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్, పది మంది ఎన్యుమరేటర్ లకు ఒక సూపర్వైజర్, అలాగే మండల ప్రత్యేక అధికారులను





జిల్లా స్థాయి నోడల్ అధికారులు పర్యవేక్షిస్తారని తెలిపారు.అదే విధంగా జిల్లాలో పది శాతం రిజర్వ్ తో 1156 ఎన్యుమరేటర్ లు, 116 సూపర్వైజర్ లు, 12 మంది మండల ప్రత్యేక అధికారులు, మున్సిపాలిటీ లో మొత్తం 30 వార్డులకు ఐదుగురు ప్రత్యేక అధికారులను కేటాయించామని వివరించారు. ప్రతి ఇంటికి స్టికర్ లు తప్పనిసరిగా అతికిస్తామన్నారు. ఎన్యుమెరేటర్ లకు, సూపర్వైజర్ లకు శిక్షణ ఇచ్చామని, బుధవారం 65,064 కుటుంబాలను సర్వే చేసి సమాచారం సేకరించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా పార్ట్-1 లో కుటుంబ యజమానికి సంబంధించిన కులం, మొబైల్ నంబర్, విద్య, ఉపాధి, కులవృత్తులు, ఆదాయం, పన్ను, భూములు, బ్యాంకు ఖాతాలు, విద్య, ఉపాధిలో పొందిన రిజర్వేషన్, పొందిన పథకాలు, రాజకీయ నేపథ్యం, వలసలు ఇలా వివరాలు సేకరిస్తామని అన్నారు. పార్ట్-2 లో కుటుంబ వివరాలకు సంబంధించి పొందిన రుణాలు, వ్యాపారాలు, నివాసం, స్థిర, చరాస్తి, తదితర వివరాలను సేకరిస్తామని, జిల్లా ప్రజలందరూ రేషన్, ఆధార్, ధరణి, పొలిటికల్ కు సంబంధించిన పత్రాలను మాత్రమే చూస్తామని, ఎటువంటి ప్రలోభాలకు గురికావొద్దని, ప్రజల వివరాలన్నీ గోప్యంగా ఉంచుతామని, స్వేచ్ఛగా తమ వివరాలను తెలపాలని కోరారు. ప్రజల్లో అపోహలను తొలగించి చైతన్య పరచాలని, తమకు సహకరించాలని పాత్రికేయులకు విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే తమ దృష్టికి వెంటనే తీసుకురావాలని తెలిపారు. సమావేశంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పల్లవి, అదనపు పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్ రావు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ పేరుతో ఫేక్ మెసేజ్‌లు

**మోసపూరితమైన మెసేజ్ లను నమ్మొద్దు. రెస్పాండ్ కావద్దు**

**వెంటనే మెసేజ్ బ్లాక్ చేయండి: కలెక్టర్ దివాకర టిఎస్**

ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 3 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. పేరుతో సైబర్ నేరగాళ్లు ఫేస్బుక్లో నకిలీ ఖాతా సృష్టించారు. ఈ ఖాతాను ఉపయోగించుకుని పలువురి నుంచి డబ్బు వసూలు చేసేందుకు సైబర్ నేరగాళ్లు యత్నిస్తున్నారు. కలెక్టర్ దివాకర టిఎస్. పేరు, ఫొటోతో ఫేస్ బుక్ ఐడీని సృష్టించి సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉండే వారి ఖాతాలకు ఫ్రెండ్ రిక్వెస్టు పంపిస్తున్నారు. వారు అక్సెప్ట్ చేసిన అనంతరం మెస్సెంజర్ లో



పలువురికి మేసేజ్లు పంపించారు. దీన్ని గమనించిన కలెక్టర్ దివాకర టి.ఎస్. తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన అసలు ఫేస్బుక్ అకౌంట్ ద్వారా అందరిని అప్రమత్తం చేశారు. తన పేరుతో ఎవరూ డబ్బులు అడిగిన ఇవ్వొద్దని కలెక్టర్ సూచించారు. పై నంబర్ మోసపూరితమైనది, దయచేసి జవాబు ఇవ్వకండి. వీలైనంత త్వరగా బ్లాక్ చేయమని కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రతి ఒక్కరినీ కోరారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు సైబర్ కేటుగాళ్ల ఆటకట్టించేందుకు సిద్ధమయ్యారు.

# ప్రతి హార్వెస్టర్ వరి కోత సమయంలో 18-20 ఆర్పిఎమ్ నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

### రైతులకు అవగాహన కల్పించాలి

ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 7 (మేజర్ న్యూస్): ప్రతి హార్వెస్టర్ వరి కోత సమయంలో 18-20 ఆర్పిఎమ్ నిర్వహించాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2024-25 ఖరీఫ్లో పంట కోతలో పాల్గొన్న హార్వెస్టర్ యజమానులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి షభరిష్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్ మహేందర్ జి లతో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి హార్వెస్టర్ వరి కోత సమయంలో 18-20 ఆర్పిఎమ్ నిర్వహించాలనీ సూచించారు. తద్వారా మంచి వరి వస్తుందనీ, తాలూ, పండని ధాన్యం కూడా తొలగించబడుతుందనీ తెలిపారు. హార్వెస్టర్ ఈ విధానాన్ని అనుసరిస్తే, రైతులు వరి సగటు నాణ్యత కోసం మళ్లీ వరిని శుభ్రం చేయాల్సిన అవసరం ఉండదని, రైతులకు ఖర్చులు తగ్గుతాయనీ అన్నారు.

అన్ని మండల వ్యవసాయ అధికారులు, హార్వెస్టర్ యజమానులతో మండల స్థాయిలో సమావేశం నిర్వహించి స్పష్టమైన సూచనలు ఇవ్వాలని, రైతులకు అవగాహన కల్పించాలనీ తహశీల్దార్లందరికీ కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఎలా జరుగుతుంది, ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఫిర్యాదుల కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ పనిచేస్తుందా, గన్నీ సంచులు అందినాయా, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయా, ఇంకా ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు అయిన రైతులకు సకాలంలో డబ్బులు జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వాతావరణ పరిస్థితులను కూడా రైతులకు ప్రతిరోజు అధికారులు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డిఓ ఎన్.వెంకటేష్, డిసిఎస్ఓ షా ఫైజల్ హుసేని, డిఎండిసిఎస్ఓ రాంపతి, జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, గిరిజన సహకార కార్పొరేషన్ డిఎం ప్రతాప్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి, తహసిల్దార్లు, అగ్రికల్చర్ ఆఫీసర్లు, పోలీస్ అధికారులు, డిప్యూటీ



తహశీల్దార్ నితీష్, హార్వెస్టర్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.




## నేటి నుండి నిట్‌లో టెక్నోజియాన్-24

**ముఖ్య అతిథిగా డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్ హాజరు**

**దక్షిణ భారత దేశంలోనే అతి పెద్ద సాంకేతికోత్సవం**

**హాజరుకానున్న ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు**




కాజీపేట, నవంబర్ 07, సూర్య న్యూస్: వరంగల్ నిట్‌లో నేటి నుండి టెక్నోజియాన్-24 కు విస్తృత ఏర్పాట్లు చేశారు. టెక్నోజియాన్‌కు ముఖ్య అతిథిగా డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్ హాజరవుతున్నారు. దక్షిణ భారత దేశంలోనే అతి పెద్ద సాంకేతికోత్సవానికి వరంగల్ నిట్ వేదికగా మారింది. నేటి నుండి 10 తేదిల్లో నిర్వహించనున్న టెక్నోజియాన్ -24 కు దేశ వ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు హాజరు కానున్నారు. ప్రతి ఏడాది వేలాది మంది విద్యార్థులు టెక్నోజియాన్ లో పాల్గొని సాంకేతిక విజ్ఞానాన్ని పంచుకుంటారు. దక్షణ భారత దేశంలోనే అతి పెద్ద సాంకేతికోత్సవంగా పేరుగాంచిన నిట్ వరంగల్ టెక్నోజియాన్ ప్రత్యేకతను చాటుకుంటుంది.

### రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను

# త్వరితగతిన అందించాలి

**-పెండింగ్లో ఉన్న ఇరిగేషన్, పంచాయతీరాజ్, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి**

**-అధికారులు అంకితభావంతో పని చేయాలి**

**-రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**




తొర్రూర్,నవంబర్ 7,మేజర్ న్యూస్(సూర్య): అధికారులు అంకితభావంతో పని చేయాలని,రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను త్వరితగతిన అందించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు.గురువారం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం, తొర్రూర్ మండల కేంద్రం, మహబూబాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. దంతాలపల్లి మండలం కేంద్రంలోని సహకార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు, అనంతరం జనగామ, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లు సంబంధిత అధికారులతో కలిసి తొర్రూరులోని మిషన్ భగీరథ అతిథి గృహంలో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని, సన్న రకాలకు




సర్టిఫై చేసి కొనుగోళ్లు చేయలన్నారు.గ్రామీణ ప్రాంతాలలో రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు త్వరగా మంజూరు చేయాలని, పాలకుర్తి పరిధిలోని ఇరిగేషన్ రిజర్వాయర్లు, కెనాల్లు, ఏదైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేయాలని కొత్త పనులకు అవసరం ఉన్న చోట ప్రతిపాదనలు పంపాలన్నారు.గ్రామీణ ప్రాంతాలలో పంచాయతీరాజ్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం విభాగాలలో పెండింగ్లో ఉన్న పనులు,ను వెంటనే పూర్తి చేయాలని సిసి రోడ్లకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని, మహబూబాబాద్ జనగామ జిల్లా పరిధిలో ఇంటిగ్రేటెడ్ ఉన్నత పాఠశాలల మంజూరుకి స్థల సేకరణ చేసి ప్రతిపాదనలు వెంటనే పంపాలని సంబంధిత కలెక్టర్లను ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో భూ అక్రమణాలను గుర్తించి సంబంధిత వారికి నోటీసులు అందించి చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెండు పడకల గదుల నిర్మాణం ఎన్ని సిద్ధంగా ఉన్నాయో గుర్తించి పంపిణీకి సిద్ధం చేయాలని, మిగతా అవసరమైన రెండు పడకల గదులకు నిర్మాణం కు ప్రతిపాదనలు పంపాలని సూచించారు.క్షేత్రస్థాయిలో అన్ని శాఖల అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు.అధికారులు విధులలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని అలాంటి వారి పై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమీక్ష సమావేశంలో వరంగల్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు కడియం కావ్య, పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్, పాలకుర్తి శాసన సభ్యురాలు హనుమండ్ల యశస్విని రెడ్డి, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, మహబూబాబాద్ జనగామ జిల్లా కలెక్టర్లు అద్వైత్ కుమార్ సింగ్, రిజ్వాన్ భాషా షేక్, తదితర సంబంధిత శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వేలో దేశానికే ఐకాన్ గా తెలంగాణ

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

కాజీపేట, నవంబర్ 07, మేజర్ న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక విద్య, ఉపాధి, రాజకీయ ,కుల సర్వే దేశానికే ఐకాన్ గా నిలుస్తుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం కాజీపేట చౌరస్తా కూడలి వద్ద సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే పై ఎన్యుమరేటర్ల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వేను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. సర్వే చేపడుతుండగా ప్రజలందరూ సర్వేకు వచ్చే ఎన్యుమరేటర్లకు పూర్తిస్థాయిలో సహకరించాలని అన్నారు. సర్వే తో భవిష్యత్తులో ప్రజలకు ఎన్నో లాభాలు కలుగు తాయన్నారు. రాజకీ యంగా ఆర్థికంగా ఇలా ఎన్నో విధాలుగా సర్వే దోహదపడుతుందన్నారు. మూడు రోజులపాటు ప్రతి ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేటర్లు స్టిక్కర్లను వేస్తారని పేర్కొన్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో ఎక్కడ కూడా విస్మరించకుండా సమగ్ర వివరాల కోసం ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వస్తారన్నారు. ఏ కుటుంబమైన ఎక్కడికైనా వెళ్లిన కూడా తిరిగి వచ్చి సర్వే వివరాలను నమోదు చేయించుకోవాల న్నారు. సర్వే పైన ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. వారం రోజులుగా సర్వేపై విస్తృత ప్రచారాన్ని అధికార యంత్రాంగం నిర్వహిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే ను రాష్ట్రంలో నిర్వహించేందుకు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే తో దేశంలోనే రాష్ట్రం ఐకాన్ గా ఉండాలని కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టారని అన్నారు. సర్వే గురించి తన చుట్టుపక్కల వారికి తెలియజేయాలని కోరారు. అనంతరం నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో



చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక ఆర్థిక సర్వే నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రం లో చేపట్టిన ఈ సర్వే దేశానికి దిక్సూచిగా మారబోతుందన్నారు. అన్ని వర్గాలకు సమ న్యాయం జరిగే విధంగా సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతి కుటుంబం సర్వేలో పాల్గొనాలని కోరారు.సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో సగం గ్రామీణ ప్రాంతం తో పాటు మరో సగ భాగం పట్టణ ప్రాంతంగా మిళితమై ఉందని పేర్కొన్నారు. సర్వే చేపట్టేందుకు జిడబ్ల్యూఎంసి పరిధిలో 800 వరకు ఎన్యూమరేషన్ బ్లాకులుగా గుర్తించామని అన్నారు. ఎన్యుమరేషన్ బ్లాకు ల ప్రకారం ప్రభుత్వ ఉపాధ్యాయుల తో పాటు ఆర్పీలు, అంగన్వాడీ టీచర్లను ఎన్యుమరేటర్లుగా నియమించడం జరిగిందన్నారు. ఎన్యుమరేటర్లు సర్వే చేస్తుండగా పర్యవేక్షించేందుకు సూపర్వైజర్లను నియమించినట్లు తెలిపారు. సర్వే అనేది రెండు భాగాలుగా జరుగుతుందన్నారు. మొదటి దశలో మూడు రోజులపాటు




ప్రతి ఇంటికి స్టిక్కర్ ను అతికించడం జరుగుతుందన్నారు. ఇంటింటికి స్టిక్కర్లు అతికించిన అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి ఆ కుటుంబం యొక్క సమగ్ర వివరాలను ఎన్యుమరేటర్లు నమోదు చేస్తారని చెప్పారు . ఎన్యుమరేషన్ బ్లాక్ లోని ప్రతి ఇంటికి స్టిక్కర్ను తప్పనిసరిగా అంటిస్తారని, వచ్చేవారం సర్వే కోసం ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్ కు సరైన వివరాలను ఆయా కుటుంబాల వారు తెలియ జేయాలన్నారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, పాస్ బుక్ లు ఉన్నట్లయితే సర్వే కు సంబంధించిన సమాచారాన్ని ఎన్యుమరేటర్ కు ఇవ్వడానికి సులువుగా ఉంటుందన్నారు. సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. సర్వేలో సరైన వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలో సామాజిక ఆర్థిక సర్వే కు ప్రజలు సహకరించాలన్నారు. కాజీపేట వాటర్ ట్యాంక్ సమీపంలో సామాజిక ఆర్థిక సర్వే స్టిక్కర్లను ఎన్యూమరేటర్లు ఇంటింటికి అతికిస్తుండగా ఎమ్మెల్యే, మేయర్, కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ లు పరిశీలించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలి, కాజీపేట తహసిల్దార్ బావ్ సింగ్, కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఇతర అధికారులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.



## ఇండ్ల గుర్తింపు తర్వాతే సమగ్ర సర్వే

**కలెక్టర్ రాహుల్ శర్మ**

**మలహర్ మండలంలో సర్వే నిర్వహణపై ఆకస్మిక తనిఖీ**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి (మల్హార్) మేజర్ న్యూస్: సమగ్ర సర్వే లోముందు ఇళ్ల గుర్తింపు తర్వాతే సర్వే ఉంటుందని, ఎన్యూమరే టర్లుప్రతి ఇంటింటికీ వెళ్లి వివరాల సేకరణ చేస్తారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం మల్హర్ మండలం, కొయ్యూరులో కటకం శ్రీనివాస్ఇంటిలో సర్వే చేస్తున్న సేకరణ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే జిల్లాలో బుధ వారం ప్రారంభమైందని, ప్రతి ఇంటికి ఎన్యూమరేటర్లు వెళ్లి సమగ్ర సమాచా రాన్ని సేకరిస్తారని ప్రజలు సహకరించాలని తెలిపారు. ఎన్యూమరేటర్లు ఇళ్ల గుర్తింపు ప్రక్రియ చేపట్టి సర్వే స్టిక్కరింగ్ చేస్తునట్లు తెలిపారు. ఎన్యూమరేటర్లకు సర్వే చేయాల్సిన ఇళ్లను కేటాయించామని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ఉదయం తరగతులు బోధించి మధ్యాహ్నం తర్వాత సర్వేలో పాల్గొననున్నారని అన్నారు. జిల్లాలోని 241 గ్రామ పంచాయతీలు, ఒక మున్సిపాలిటీల పరిధిలోని ఇండ్లను ఎన్యూమరేటర్లు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొయ్యూరు గ్రామ పంచాయతీ పరిధిలో 150 ఎన్యూమరేషన్ బ్లాకులు ఉన్నాయని, బుధవారం వరకు 68 ఇండ్లు పూర్తి అయ్యాయని, మిగిలిన ఇండ్లు సర్వే నేటితో పూర్తి అవుతుందని తెలిపారు. మండలంలోని 15 గ్రామ పంచాయతిల్లో గణన ప్రక్రియ ప్రారంభం అయినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ముందుగా కుటుంబాలు, గృహాల సంఖ్య వంటి వివరాల సేకరణకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, తహసీల్దార్ రవి కుమార్, ఎంపిడిఓ శ్యామ్ సుందర్, సూపర్ వైజర్ కమల, ఎన్యూమరేటర్ శాంతి లత తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 07 మేజర్ న్యూస్: గ్రూప్ త్రీ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. గ్రూప్ 3 పరీక్ష నిర్వహణపై గురువారం ఐడిఓసి కార్యాలయంలో గ్రూప్ 3 పరీక్ష నిర్వహణపై చీఫ్ సూపరిం టెండెంట్స్ తో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ జిల్లాలో కేంద్రాల ఏర్పాట్లు, సెక్యూరిటీ, పరీక్షా విధానం, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ నెల 17, 18 తేదీల్లో జరుగనున్న పరీక్షకు 17 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా పేపర్లు భద్రపరచేందుకు స్ట్రాంగ్ రూము ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పరీక్ష నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పరీక్ష పర్యవేక్షణ కో ఆర్డినేటర్ వెంకన్న, అదనపు కో ఆర్డినేటర్ అనిల్ కుమార్, కలెక్టరేట్ ఏఓ ఖాజా మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ నెలలోపు రైతులందరికీ

# రెండు లక్షల రూపాయలను మాఫీ చేస్తాం

**త్వరలోనే రైతు భరోసా**

**బీటీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

రాయపర్తి నవంబర్ 7(మేజర్ న్యూస్ సూర్య): రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ తల తాకట్టు పెట్టి అయినా డిసెంబర్ నెలలోపు రెండు లక్షల రూపాయలను మాఫీ చేస్తామని రాష్ట్ర రెవిన్యూ మరియు గృహ సముదాయ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు గురువారం మండలంలోని పెరిక వేడు గ్రామం నుండి అన్నారం షరీఫ్ వరకు ఆర్ ఆర్ సి నిధుల ద్వారా ఏడు కోట్ల రూపాయలతో మంజూరైన బీటీ రోడ్డు పనులను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని






రెడ్డి వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య గారితో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం వారి యొక్క అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తున్నారు అన్నారు రాష్ట్రంలో రైతులందరికీ రెండు లక్షల రూపాయలను వచ్చే డిసెంబర్ నెలలోపు ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తామని అన్నారు అలాగే రైతు భరోసా కూడా త్వరలోనే అందిస్తామన్నారు రాయపర్తి మండల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు రైతులు ఎవరు అధైర్య ప్రవద్దని త్వరలోనే అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ పి ఆర్ ఏ ఈ కిరణ్ కుమార్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి పాలకుర్తి దేవస్థానం చైర్మన్ కృష్ణమాచార్యులు నాయకులు కృష్ణారెడ్డి మాచర్ల ప్రభాకర్ పెండ్లి మహేందర్ రెడ్డి మేకల కుమార్ రెంటాల గోవర్ధన్ రెడ్డి కాజా మియా ఉల్లెంగుల నరసయ్య యాదగిరి భువనగిరి ఉప్పలయ్య యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు

# ఓటరుగా నమోదు చేసుకోవాలి

**9,10 తేదీలలో ప్రత్యేక క్యాంపుల ఏర్పాటు**

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దివాకర. టిఎస్**

ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 8 (మేజర్ న్యూస్): 1 జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవా లని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దివాకర. టిఎస్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ 2025 కార్యక్రమాన్ని ఎన్నికల కమిషన్ చేపట్టిందని 1 జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు 29 అక్టోబర్ 2024 న జారీ చేసిన ముసాయిదా ఓటరు జాబితాపై అక్షేపణలు, అభ్యంతరాలు తీసుకోవడం, 09, 10 నవంబర్ 2024 తెదీలలో ప్రత్యేక క్యాంపేయిన్ డే లను నిర్వహించను న్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ములుగు నియోజక వర్గానికి చెందిన ముసాయిదా ఓటరు జాబితాను జారీ చేయడం జరిగిందని, ముసాయిదాను పరిశీలించి 1జనవరి2025 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అర్హులైన వారిని ఓటరుగా నమోదు చేసుకునేలా అవకాశం కల్పిం చడం జరుగుతుందని, జాబితాలో తప్పోప్పుల సవరణ, పేర్లపై ఆక్షేపణలు, అభ్యంతరాలను తెలపడానికి 29 అక్టోబర్ 2024 నుండి 28 నవంబర్ 2024 వరకు గడువు ఇవ్వడం జరిగిందని, ఇందుకొరకు 9,10 నవంబర్ 2024 తెదీలలో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక క్యాంపేయిన్ డేలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. స్పెషల్ క్యాంపేయిన్ లను నిర్వహించడానికి సంబందిత బూత్ స్థాయి అధికారులు వారి పోలింగ్ కేంద్రాలలో ఉదయం



10.00 గంటలలోగా హజరు కావాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలన పూర్తిచేసి లాజికల్ ఎర్రర్స్ లేకుండా చూడాలని, పోలింగ్ కేంద్రం పరిధిలో ఉండే ట్రాన్స్ జెండార్, వికలాంగులు ఓటర్లుగా నమోదయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీ లు, జర్నలిస్టులు, జ్యుడీషరి, ఇతర ప్రజాప్రతినిధులు, ముఖ్యమైన వ్యక్తుల వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా బిఎల్ఓ, సూపర్ వైజర్లు పరిశీలించి ధృవీకరించి, ధృవీకరణను సమర్పించాలన్నారు. ఈఆర్ఓ లు కనీసం 10 పోలింగ్ కేంద్రాలను పరిశీలించి వివరాలను ధృవీకరించుకోని జిల్లా ఎన్నికల అధికారిని ధృవీకరణ పత్రాన్ని అందజేయాల్సి ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రం పరిదిలోని విఐపిల వివరాలు జాబితా నుండి తొలగిపోకుండా సరిచూసుకొని ఈఆర్ఓ లు నిర్ధారించుకోవాలని కలెక్టర్ తెలిపారు.



## మైలారం హనుమాన్ దేవాలయంలో ఘనంగా కార్తీక దీపోత్సవం

గణపురం నవంబర్ 07మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని మైలారం గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో కార్తీకమాస ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం సాయంత్రం కార్తీకదీపం నిర్వహించారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిరోజు ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగించి గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహి స్తున్నారు. నెల రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో దీపోత్సవంలో పాల్గొంటున్నారు. దీపోత్సవానికి ఉపయోగించే దీప స్తం భాన్ని మైలారం గ్రామానికి చెందిన రాము దంపతులు ఆలయానికి బహుకరించారు. దీపోత్సవ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కేశవరెడ్డి పురోహితులు రంగనాథ స్వామి గౌరవ అధ్యక్షులు వెంకటేశ్వర స్వామి గ్రామస్తులు పాల్గొన్నారు.





# ఆదివాసిల మతం ట్రైబల్

కుల గణన లో 'ట్రైబ్' కాలమ్ లేకపోవడం తమను కించపరచడమే

ఆదివాసీలు అంటే చిన్న చూపా ?

తమను మత పరమైన బానిసలుగా పరిగణిస్తున్నారు

కుల గణనలో ఆదివాసీల 9 కులాలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా తోటి తెగ జిల్లా అధ్యక్షులు గుర్రం రఘు



గీసుగొండ నవంబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య): ఆదివాసీల మతం ట్రైబల్ అని, తాము వేరే మతంలో చెరబోమని ఉమ్మడి వరంగల్ జిల్లా తోటి తెగ జిల్లా అధ్యక్షులు గుర్రం రఘు అన్నారు.భాష అంటే కేవలం భావ ప్రకటనా మాద్యమమే కాదని, మనిషి అస్తిత్వపు జాడ,సంస్కృతి, ఆత్మగౌరవ ప్రతీక అని,అంతరంగాన్ని ఆవిష్కరించే ఒక సాధనమని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాషా అనేది తమ మనోభావాలు, హక్కులు రక్షించే వారసత్వ సంపదని,నిత్యం పారే జీవనది లాంటిదని పేర్కొన్నారు.ప్రకృతితో మమేకమై జీవించే ఆదివాసీకి ఇది మరింత6 అపురూపమైనదని, స్వాతంత్రం వచ్చాక తొలి జనాభా గణనలో ఆదివాసీల కోసం మతం కాలమ్ లో 'ట్రైబ్'అనే గుర్తింపు ఉండేదని,దీంతో ఆదివాసీలు తమ మతాన్ని 'ట్రైబల్'గా పేర్కొనేవార న్నారు. 1961 తరువాత ట్రైబ్ అనే ఆప్షన్ ను తొలగించారని,ఫలితంగా ఆదివాసీలు ఇతర మతాలకు చెందినవారిగా నమోదవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇది తమ ఆత్మగౌరవాన్ని కించపరుస్తోందని వారు వాపోతున్నారు. ఇప్పుడు జరగబోయే కుల గణనలో కేవలం హిందూ, ముస్లిం, క్రైస్తవ, బౌద్ధ, జైన, సిక్కులకు మాత్రమే గుర్తింపు ఉందని,వాటిలోనే ఏదో ఒక మతాన్ని ఎంచుకోవాలని అనడం ఆదివాసీల మనోభావాలను దెబ్బతియడమేనని అన్నారు.తమ ట్రైబ్ అనే కాలమ్ ను తీసివేసి తమను మత పరమైన బానిసలుగా పరిగణిస్తున్నారని ఆదివాసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అంతరించిపోతున్న ఆదివాసీ ఆదిమ తెగల్లో ఆదివాసీ తోటి తెగ ఒకటని,గూడాలల్లో సర్వే చేపడుతున్నప్పుడు తప్పకుండా ఆ కుటుంబ పెద్ద దగ్గరుండి వారి ఆధార్ కార్డులు,కుల గణనకు సంబంధించిన జీరాక్స్ పత్రాలు దగ్గర పెట్టుకుని అధికారులకు సహకరించాలని కోరారు.మతం అనే దగ్గర 00అని, సామజిక వర్గా నెంబర్ 6 దగ్గరఎస్.టి అని,కులం నెంబర్ 7 దగ్గర తోటి అని,కులానికి గల ఇతర పేర్లు నెంబర్ 8 దగ్గర బిర్ధు గోండు అని,మాతృ భాష నెంబర్10 దగ్గరగోండు భాషా గా వ్రాయించాలని సూచించారు.జనాభా దామాషా ప్రాతినిధ్యం ప్రకారం ఉపాధి, విధ్యా అవకాశాలు మెరుగుపడి ప్రభుత్వ పథకాల అమలు మెరుగు పడుతుందన్నారు.



## నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### డిఎం అండ్ హెచ్‌వో డా.మల్లికార్జున రావు



స్టేషన్ ఘనపూర్, నవంబర్7,మేజర్ న్యూస్(సూర్య): నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలందించాలని డిఎంఅండ్ హెచ్ వో డా.కె.మల్లికార్జున రావు అన్నారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని,కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో రోగులతో మాట్లాడారు. వారి ఆరోగ్య పరిస్థితిని అదేవిధంగా వైద్యుల వైద్య సేవలు సరిగా అందుతున్నాయా లేవా అనే విషయాన్ని రోగులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై 100 శాతం టార్గెట్ పూర్తి చేయాలని ఎంపీహెచ్ఏ(ఎఫ్)అండ్ సూపర్వైజరీ సిబ్బందికి సూచనలు చేశారు.వైద్యులు రోగులకు అందుబాటులో ఉండాలని వైద్య సిబ్బందికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో డా.సుధీర్,సీహెచ్ సీ సూపరిండెంట్ డా.సంధ్యా, మెడికల్ ఆఫీసర్ డా.జనార్ధన్,డా.సౌఖ్య,డా.సంధ్యా,ఆర్బీఎస్కె ఎంవో డా అజయ్ కుమార్,సీహెచ్ వో వెంకటస్వామి,డీపీఎం మురహరి, సూపర్వైజర్ సత్యం,ఏఎన్ ఎం లు పాల్గొన్నారు.



# అసమానతలు లేని సమాజమే కాంగ్రెస్ లక్ష్యం



## ఇంటింటి సమగ్ర సర్వేలో

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

ఆత్మకూరు, నవంబరు 07, ( సూర్య న్యూస్): అసమానతలు లేని సమాజమే లక్ష్యంగా సమగ్ర కుటుంబ కుల గణన ఇంటింటి సర్వే అని ప్రతి యొక్కరు సర్వేకు సహకరించాలని పరకాల శాసన సభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.గురువారం ఆత్మకూరు మండలం పెద్దాపురం గ్రామంలో ఇంటింటా సమగ్ర కుటుంబ కుల గణన సర్వే కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు పాల్గొన్నారు. అనంతరం డోర్స్ కి స్టిక్కర్స్ వేస్తూ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూకులగనన ఇది దేశంలోనే మొదటి సర్వే అని ఈ సర్వే దేశంలోనే ఆదర్శ సర్వే గా నిలుస్తుందని ప్రతి యొక్కరు సమాజంలో ఏ స్థాయిలో ఉన్నారో ఈ సర్వే తో తెలుస్తుందని అన్నారు ప్రతి 150 ఇండ్లకు ఒక ఎన్యూములేటర్ ను నియమించారని వారు ప్రతి ఇంటికి వచ్చి స్టిక్కర్ వేసి సర్వేకు కావల్సిన పత్రాలను. ముందుగా వివరిస్తారని అన్నారునియోజకవర్గంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందిగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎన్యూములేటర్ లు అధికారులు ప్రతీ



కుటుంబానికి ముందస్తు పూర్తి సమాచారం ఇచ్చి ప్రజలకు సహకరించి సర్వే పూర్తి చేసి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, సర్వే ఎమ్యునరేటర్స్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, రాజస్వామి, మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ ఏర్గొండ రవీందర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి కక్కర్ల రాధిక రాజు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల సమస్యలను పరిష్కరించాలని
# మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం
# అందజేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు



కాటారం, నవంబర్ 07, మేజర్ సూర్య న్యూస్: కాటారం సబ్ డివిజన్ లో ఐదు మండలాలలో గల వివిధ వసతి గృహాల సమస్యలను పరిష్కరించాలని గురువారం ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు భారత విద్యార్థి సమైక్య (ఎస్ఎఫ్ఐ) వినతి పత్రం అందజేశారు. . ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ ఎస్ఎంఎస్ హాస్టల్ ఏర్పాటు చేస్తే ఇక్కడున్న బీసీ ,ఎస్సీ ,ఎస్టీ విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు.. దామరకుంట బాలికల హాస్టల్ నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని, రూమ్స్ సరిపోక పిల్లలు ఇబ్బందికి గురవుతున్నారని, మహాముత్తారం మండల్ దుబ్బలపాడు మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ పనులు మధ్యలో ఆగిపోయాయని బాలికలు హాస్టల్ లేక ఈ ప్రాంతాల్లో చదువుతున్న అమ్మాయిలకు అనేక ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. వసతి గృహాల నిర్మాణంలో అలసత్వం వహించిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. వసతి గృహాలపై స్పందించి పరిశీలించి అన్ని విద్య రంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్, కాటారం డివిజన్ కార్యదర్శి కిషోర్ ,ముత్తారం మండల అధ్యక్షుడు శ్రావణ్ ,డివిజన్ కమిటీ సభ్యుడు తరుణ్ తదితరులు పాల్గొన్నారు

## వరంగల్ రైల్వే స్టేషన్ లో యాంటీ డ్రగ్స్ టీం తనిఖీలు



వరంగల్ క్రైమ్, నవంబర్ 7 సూర్య న్యూస్: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మత్తు పదార్థాల నియంత్రణ లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు యాంటీ డ్రగ్స్ టీం, ఇంతే జార్ గంజ్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం వరంగల్ రైల్వే స్టేషన్ లో పోలీస్ జాగిలాలతో ముమ్మర తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో భాగంగా పోలీసులు అను మానస్పదంగా ప్రయాణికుల సామానుతో పాటు, బ్యాగ్ లను పోలీసులు పోలీసు జాగిలాలతో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యాంటీ డ్రగ్స్ టీం ఇంచార్జి ఇన్స్పెక్టర్ సురేష్ మాట్లాడుతూ ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు రహస్యంగా గంజాయి లాంటి మత్తు పదార్థాలను అక్రమ రవాణా చేస్తున్న, విక్రయిస్తున్న, వినియోగిస్తున్న తక్షణమే 8712584473 సెల్ నంబర్ కు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని తెలిపారు. తనిఖీల్లో యాంటీ డ్రగ్స్ టీమ్ ఇన్స్పెక్టర్స్ జె సురేష్, ఆర్ఐ శివ కేశవులు, ఆర్ ఎస్ఐ పూర్ణ చంద్రా రెడ్డి , ఎస్ఐ చాంద్ పాషా, ఏఎస్ఐ సాంబయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచండి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



శాయంపేట, నవంబర్ 7, ( సూర్య న్యూస్): పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకం ఉండాలని, ప్రజల్లో నమ్మకాన్ని పెంచే విధంగా పోలీస్ అధికారులు విధులను నిర్వర్తించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం శాయంపేట పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఉదయం శాయంపేట పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం సాయుధ పోలీసుల గౌరవ వందనం అందుకున్నారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని సిఐ రంజిత్ రావు ను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలను,కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులను, వాటికి సంబంధించిన దర్యాప్తు వివరాలను ఎస్సై ప్రమోద్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు.స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలన్నారు. ఫిర్యాదు వచ్చి వెంటనే పోలీస్ అధికారులు స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గట్టు గానే పోలీసులు నిజాయితీ తో పనిచేయాలని అన్నారు. పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్ట లకు ఎలాంటి భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే కఠినంగా చర్యలు తప్పవని పోలీస్ అధికారులను హెచ్చరించారు . అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో పండ్ల మొక్కను కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మొక్కలు నాటారు. ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్,పరకాల ఏసీపీ కిశోర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





## కరుణాకర్ రెడ్డి అంతిమయాత్రలో
## పాల్గొన్న మాజీ మంత్రి



రాయపర్తి,నవంబర్ 7 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కొండూరు గ్రామ తాజా మాజీ సర్పంచ్, తెలంగాణ ఉద్యమకారులు కర్ర సరిత - రవీందర్ రెడ్డి చిన్న కుమారుడైన కర్ర కరుణాకర్ రెడ్డి (23) హైదరాబాదులోని కీసర రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు.బుదవారం ఆయన అంతిమ యాత్రలో రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు పాల్గొని మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, జినుగు అనిమిరెడ్డి,రంగు కుమార్ గౌడ్, పూస మధు, ఎండి నయీమ్,గారె నర్సయ్య, కోదాటి దయాకర్, పాల్గొన్నారు.



## డ్రగ్స్ వల్ల కలిగే
## నష్టాల గురించి విద్యార్థులకు అవగాహన

పర్వతగిరి ( నవంబర్ 7) సూర్య న్యూస్ : పర్వతగిరి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొంకపాక గ్రామంలో డ్రగ్స్ మహమ్మారి వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అల్లం దాస్ బిక్షపతి అధ్యక్షత వహించగా, జి లింగారెడ్డి మండల విద్యాధికారి పర్వతగిరి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు ముఖ్యమైన సూచనలు సలహాలు తెలిపినారు .నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు కాబట్టి విద్యార్థులు మాదక ద్రవ్యాల జోలికి వెళ్లకూడదని వాటికి బానిసలు కావద్దని సూచించారు .గంజాయి కల్తీకల్లు ,ఫాన్ పరాగ్, గుట్కా , అంబార్ మరియు సారాయి మొదలైన మత్తు పదార్థాలు, ఎవరైనా,అమ్మిన ఉపయోగించిన, ఉపయోగించడానికి ప్రోత్సహించిన, చట్టరీత్యా నేరమని సూచిస్తూ, అలాంటి వారు ఎవరైనా మీ దృష్టికి వస్తే, 1908 టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా పోస్టర్లు ఆవిష్కరించినారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు జంపాల లింగమూర్తి సిహెచ్ కృష్ణమూర్తి ,డి విశ్వనాథం, ఏ వెంకటేశ్వర్లు, ఎం రఘు ప్రసాద్ ,లలిత మొదలగు వారు పాల్గొన్నారు.



# కుల గణనకు ప్రజలు సహకరించాలి

## మండల పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్

గీసుగొండ నవంబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య): పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు గీసుగొండ మండలం కొనయమాకుల గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసినట్లు మండల పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో గ్రామప్రజలు సర్వే అధికారులకు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు.గ్రామం లోని ప్రధాన సమస్యలు సీసీ రోడ్లు, డ్రైనేజీ, పేదలకు ఇళ్లు, చేతిపం పులు ,ఇతర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తమని, సమస్య లు పరిష్కరిస్తామని గ్రామ కమిటీ సమావేశంలో తీర్మానించినట్లు శ్రీనివాస్ తెలిపారు.కార్యక్రమంలో కొనయమాకుల కాంగ్రెస్



పార్టీ గ్రామ అధ్యక్షులు వెంకటేష్,బీసీ సెల్ అధ్యక్షులు వజ్రరాజు, రహీం, సంతోష్, తిరుపతి, రాజేశ్వరరావు ,రాజు ,వెంకటేశ్వర్లు, గణేష్, పాష, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జనసముద్రమైన తొర్రూర్

### ముఖ్య అతిథిగా సమాచార గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి

### తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా హనుమండ్ల తిరుపతి రెడ్డి

తొర్రూర్ నవంబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా హనుమండ్ల తిరుపతి రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తునట్లు సమాచార గృహ నిర్మాణ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.గురువారం తొర్రూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లోఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అతిథులుగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్, మహ బూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళినాయక్, వర్ధన్నపేట



ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన హనుమాన్ల తిరుపతిరెడ్డిని,వైస్ చైర్మన్ బట్టునాయక్ డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారంచేయించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజ ల కు అన్ని విధాలఆదుకుంటామని విద్య వైద్యం ఆసరాపెన్షన్ స్మార్ట్ కార్డు లు తాగునీరు కరెంట్ రైతుబంధు రోడ్లు అన్ని విధాలా ప్రజారంజకపాలన సియం రేవంత్ రెడ్డి సహాకారంతో పాలన కోనసాగిస్తామనిఅన్నారు. ప్రజలకుఇచ్చిన హామీలను ఇప్పటికే ఐదు పథ కాలు అమలు చేశామని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.ఝాన్సీ రెడ్డితోకలిసి యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని అన్నారు. రైతులకు మేలుచే యుటలో ముం దుంటామని అన్నారు. నియోజకవ ర్గంలో సమగ్ర సర్వే ప్రారంభమైందనిఅధికారులకు ప్రజలు సమా చారం అందించి సహకరించాలని కోరినారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్య క్రమంలో తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హా మ్యా నాయక్ తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళ పల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి కుర్రోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్ తొర్రూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



సోమ రాజశేఖర్ మున్సిపల్ కౌన్సిలర్లు భూసాని రాము తూనం రోజా ప్రభుదాస్ నర్కుటి గజానంద్ దొంగరి రేవతి శంకర్ బిజ్జాల మాధవి అనిల్ కుమార్ పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ తూనం శ్రవణ్ కుమార్ రాయపర్తి పెద్దవంగర మండల అన్ని గ్రామాల అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# మహిమాన్వితం మహాదేవ స్వామి

### పోటెత్తిన భక్తజనం

### ప్రత్యేక పూజలు హోమాలు



ఆత్మకూర్ నవంబర్ 07 సూర్య న్యూస్: శ్రీ పార్వతి సమేత మహాదేవ స్వామి పంచకుట శివాలయ పునప్రతిష్ట కార్యక్రమాలు అత్యంత వైభవంగా అర్చకులు నిర్వహిస్తున్నారు. గురువారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆధ్యాంతం తిలకించి పులకించిపోయారు. ఉదయం సాయంత్రం అర్చకుల మంత్రోత్సణల మధ్య పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు గ్రామములో నుండి ఇతర ప్రదేశంలో నివసిస్తున్న పుర ప్రముఖులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

## భద్రకాళి చెరువు నీటిని సాఫీగా విడుదల చేసేందుకు

# అన్ని చర్యలు తీసుకుంటున్నాం

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, నవంబర్ 07 , మేజర్ న్యూస్: భద్రకాళి చెరువు నీటిని సాఫీగా విడుదల చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. భద్రకాళి చెరువు పూడికతీత పనులకు ముందస్తు చర్యలలో భాగంగా శుక్రవారం నుండి చెరువు నీటి విడు దల నేపథ్యంలో గురువారం హనుమకొండ కాపువాడ సమీపంలో ఉన్న భద్ర కాళి చెరువు మత్తడితో పాటు కాపువాడ వద్ద ఉన్న నీటి కాలువ, ఎస్టిపి కోసం రెడ్డి పురం జంక్షన్ ప్రాంతంలో గతంలో సాగు నీటి పారుదల శాఖ కెనా ల్ కోసం మట్టి తీసిన ప్రాంతాన్ని, హసన్ పర్తి మండలం నాగారం గ్రామంలోని పెద్ద చెరువును హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అధికారులతో కలిసి పరిశీలించారు. భద్రకాళి చెరువు నీరు విడుదలకు సంబంధించిన పలు అంశాలపై సాగునీటి పారుదల శాఖ, మున్సిపల్ శాఖ అధికారులతో కలెక్టర్ మా ట్లాడారు. ఆయా శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మీడియాతో మాట్లాడుతూ నగరంలోని భద్రకాళి చెరువు పూడికతో నిండిపోయిందని, దీంతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోతూ వస్తుందని చెప్పారు. ఇదే విషయం హైదరాబాద్ లో రాష్ట్ర మంత్రులు పాల్గొన్న సమావేశంలో వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. దీంతో భద్రకాళి చెరువు పూడికతీత పనులు, చెరువు చుట్టూ ఇతర అభివృద్ధి పనులను చేపట్టేం దుకు ఆదేశాలు అందినట్లు తెలిపారు. భద్రకాళి చెరువులో పూడికతీత పనులను చేపట్టేందుకు ప్రస్తుతం చెరువులో ఉన్న నీటిని మత్తడి ద్వారా ప్రతిరోజు విడుదల చేయనున్నట్లు తెలిపారు. భద్రకాళి చెరువు నీరు నగరంలోని కాల్వ ద్వారా హస న్ పర్తి మండలం నాగారంలోని పెద్ద చెరువుకు చేరుతుందన్నారు. ఒకవేళ నాగారం చెరువు భద్రకాళి చెరువు నుండి వచ్చే నీటితో నిండినట్లయితే






ఇప్పటివరకు ఏ విధంగానైతే మత్తడి నుండి కింది ప్రాంతానికి వాగు ద్వారా ఏ విధంగా అయితే వెళ్తుందో అలాగే వెళ్లేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు, రైతులకు, పంటలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నీటి ప్రవాహం సాఫీగా ఉండేటట్టు సాగు నీటి పారుదల శాఖ అధికారులతో పాటు మున్సిపల్ అధికారులు సమన్వయంతో చర్యలు చేపడతారన్నారు. కల్వర్టుల వద్ద, కాల్వలలో చెత్త చెదారం, ఇతర ఎలాంటి అడ్డంకులు లేకుండా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భద్రకాళి చెరువు నీటిని పెద్ద మొత్తంలో కాకుండా తక్కువ పరిమా ణంలో శుక్రవారం నుండి విడుదల చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. కాలువల పక్కన ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకుండా తగిన చర్యలు తీసుకుంటు న్నట్లు పేర్కొన్నారు. 10-15 రోజుల్లో భద్రకాళి చెరువులోని నీటిని పూర్తిస్థాయి లో తీసేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. భద్రకాళి చెరువులోని నీటిని తీసే ప్రక్రియను జాగ్రత్తగా చేయాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. భద్రకాళి చెరువులో పూడిక తీయడం వలన నీటి నిలువ సామర్థ్యం పెరుగుతుందన్నారు. భద్రకాళి చెరువు పూడిక తీయడం వలన రానున్న రోజుల్లో పర్యాటకంగా అభివృద్ధి చెందుతుం దని తెలిపారు. చెరువు నీటిని తీసేసిన అనంతరం పూడికతీత పనులు జరుగుతాయని పేర్కొన్నారు. భారీ వరదల కారణంగా మురుగు నీరు కొంత మేరకు వస్తుందని, మిగతా సమయాల్లో మురుగునీరు అందులో చేరదన్నారు. చెరువు పూడికతీత అనంతరం రానున్న రోజుల్లో బొంది వాగు ప్రాంతం నుండి మురుగునీరు చేరకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. మురుగునీటి విషయంలో ఎస్ టి పి ప్లాన్ కోసం మంత్రులు ఆదేశాలు ఇచ్చారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సాగునీటి పారుదల శాఖ ఈఈ సీతారాం, మున్సిపల్ డిఈ సంతోష్ బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొద్దు నిద్ర వీడడం లేదు

**ఐకెపి సెంటర్ల ద్వారా నయా పైసా రైతుల ఖాతాలో పడలేదు**

**ధర్మసాగర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని**

**పరిశీలించిన రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి రాజయ్య**



ధర్మసాగర్ న్యూస్); రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల పట్ల వివక్షత వహిస్తూ మొద్దు నిద్రపోతుందని రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్గన్పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాడికొండ రాజయ్య అన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రం లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన బుధవారం సందర్శించి రైతులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ, రైతుల ఓట్లతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి,రైతులను పట్టించుకోకుండా,మోసం చేస్తున్నారనీ ,ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి ఒక్క పైసా కూడా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ రైతులకు రాలేదనీ ఆయన విమర్శించారు.

ఎన్నికలకు ముందు అన్ని వడ్లకు బొనస్ అని ప్రకటించి,తరువాత కేవలం సన్న వడ్లకే అని మాట తప్పారు,ఇప్పుడు వాటికి కూడా వచ్చే పరిస్థితి లేదు,రైతుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం వలన దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చిందనీ అన్నారు.స్థానిక ఎంఎల్ఏ కడియం శ్రీహరికి రైతుల బాధలు పట్టించుకొనే సమయం కూడా లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు కర్ర సోమి రెడ్డి , బొడ్డు ప్రభుదాస్ ,మండల కోఆర్డినేటర్ లాల్ మొహమ్మద్, మాజీ కోఆప్షన్ నెంబర్ జుబేదా లాల్ మొహమ్మద్, మండల నాయకులు బొడ్డు ప్రతాప్, తోకల లక్ష్మి ,కళ్లెపు రాజమణి బొడ్డు బాలు, మాచర్ల సుదర్శన్ ,బొక్క దయాకర్ తదితరులు పాల్గొన్నారు.





**వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో**

## ఉచిత వైద్య శిబిరం




చెన్నారావుపేట నవంబర్ 7 (సూర్య మేజర్ న్యూస్): వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గురువారం వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర ఆలయం ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ పాల్గొని వయోవృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, సిహెచ్ఓ భద్రయ్య, సీనియర్ సిటిజన్ క్లబ్ అధ్యక్షులు ఈగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య, వరంగంటి కుమారస్వామి, మల్లయ్య, కాసుల నరసింహ చారి, గట్ల కృష్ణయ్య, కుసుమ నరేందర్, హెల్త్ అసిస్టెంట్ సురేందర్, వైద్య సిబ్బంది, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్

**పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి**

ఖానాపూరం నవంబర్ 07,సూర్య మేజర్ న్యూస్: ఖానాపూరం మండలంలోని బుధరావుపేట గ్రామానికీ చెందిన బత్తిని శ్రీనివాస్- హేమలత దంపతుల పుత్రిక శ్రీ వల్లీ ఆదిత్య ల నూతన వస్త్ర ,ఫల పుష్పములతో ఒడినింపుట వేడుక కు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్ కుమార్ మాజీ ఎంపీటీసీ సుభాన్ బి మౌలానా గ్రామ పార్టీ అధ్యక్షులు ఎస్ కే యాక్ట్ పాష మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు నేలమారి నాగరాజు సొసైటీ డైరెక్టర్ బత్తిని భాగ్యలక్ష్మి నర్సయ్య మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బత్తిని శాంతి కుమార్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పసునూరి వెంకన్న వాట్ మాజీ వార్డ్ నెంబర్లు సోమరుపు మన్నెమ్మ రవి జమాల్ బొల్లం వీరస్వామి చెడిపాక వెంకన్న సతీష్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన కీర్తన

**అభినందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయ**



చెన్నారావుపేట నవంబర్ 7 (సూర్య మేజర్ న్యూస్): ఓ సిటీ వరంగల్ లో నిర్వహించిన వరంగల్ ఉమ్మడి జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్ ఐ)అండర్ 17 ఖోఖో బాల బాలికల పోటీలలో చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థి రెడ్డబోయిన కీర్తన అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్నలు గురువారం తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 8, 9, 10వ తేదీలలో ఖమ్మం జిల్లాలో జరుగుతాయని తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీలలో కూడా కీర్తన అత్యుత్తమ ప్రతిభ కనబర్చాలని కోరారు. విద్యార్థి కీర్తనను ఉప్పరపల్లి విద్యార్థులు క్రీడారంగంలో ముందంజలో ఉండడానికి కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న కృషిని ప్రధానోపాధ్యాయురాలు జయ, ఉపాధ్యాయులు సునీత, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్. మాధవి, ఎల్ మొగిలి, కె.మాధవి, వర్థెల్లి సతీష్ కుమార్, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహెద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిరలు అభినందించారు.

# కోకో క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ రాష్ట్ర స్థాయికి ఎంపిక



ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 7 (మేజర్ న్యూస్): ఖోఖో క్రీడలో రాష్ట్రస్థాయికి జిల్లాలోని ములుగు మండలం జంగాలపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని అండర్ 17 ఖోఖో క్రీడలో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. బుధవారం పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు రాష్ట్ర స్థాయి ఖోఖో క్రీడకు ఎంపికైన క్రీడాకారిణి రిషికను ఘనంగా సత్కరించారు. ఈనెల ఆరవ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగిన అండర్ 17 ఖోఖో బాలికల విభాగంలో ములుగు జిల్లాలోని జంగాలపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన తొమ్మిదోవ తరగతి విద్యార్థినీలు అజ్మీర రిషిక, గుగులోతు శివాని అనే ఇద్దరు అత్యంత ప్రతిభను కనపర్చారు. ఈ క్రీడలలో కఠోరమైన ప్రతిభను కనపర్చిన అజ్మీర రిషిక అనే క్రీడాకారిని రాష్ట్ర స్థాయి ఖోఖో జట్టుకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ములుగు మండల విద్యాధికారి శ్యామల శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర స్థాయికి క్రీడా జట్టుకు ఎంపికైన క్రీడాకారిని ఈనెల 8వ తేది నుండి 10వ తేదీ వరకు మూడు రోజులు ఖమ్మం జిల్లా కల్లూరు లో జరిగే రాష్ట్ర స్థాయి ఖోఖో క్రీడలలో పాల్గొంటుందని వ్యాయామ ఉపాధ్యాయులు గుండెబోయిన మల్లయ్య తెలిపారు. మారుమూల ప్రాంతాలలో విద్యు అభ్యసిస్తున్న విద్యార్థినీ అజ్మీర రిషిక ను పాఠశాల ఉపాధ్యాయులు రవీందర్, రమేష్, వీరభద్రయ్య, కృష్ణమూర్తి, అరుణకుమారి, పద్మలు అభినందించారు.



# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో కమలాపూర్ స్పెషల్ ఆఫీసర్

### శనిగరం గ్రామ సర్వేలో ఇంటింటికి వెళ్లిన రాం రెడ్డి



కమలాపూర్ నవంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య :హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను కమలాపూర్ మండల ప్రత్యేక అధికారి రాం రెడ్డి పర్యవేక్షించారు. స్వయంగా తాను ఇంటింటికి వెళ్లి మరి ప్రజల యొక్క సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను పర్యవేక్షించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజల యొక్క సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సంబంధిత పరిస్థితులపై పూర్తి వివరాలు, ఇంటి యజమానితో పాటుగా కుటుంబ సభ్యుల ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, కుటుంబ సభ్యులపై ఏమైనా భూమి ఉంటే దానికి సంబంధిత పాస్ బుక్ వంటి ధృవపత్రాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజల వద్ద నుండి సేకరించాలని సర్వేలో పాల్గొంటున్న ఎన్యూమరేటర్లకు మండల ప్రత్యేక అధికారి పలు సూచనలు చేశారు. ప్రజలు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం వచ్చిన ఎన్యూమరేటర్లకు సహకరించి పూర్తి వివరాలు తెలియజేయాలని, అలాగే గ్రామం నుండి వలస వెళ్లి వేరే ప్రాంతాలలో నివసిస్తున్న ఇదే గ్రామానికి చెందిన వారికి సమాచారం అందించి ప్రతి ఒక్కరూ ఈ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొని తమకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియజేసేలా ప్రజలు కూడా సహకరించాలని అధికారులు కోరారు.

## ఘనంగా డాక్టర్ సివి రామన్ జయంతి ఉత్సవాలు



చిట్యాల, నవంబర్ 7 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో డాక్టర్ సివి రామన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ మేకల రమేష్ సివి రామన్ చిత్ర పటానికి పూలమాలలతో అలంకరించారు. అనంతరం మేకల రమేష్ మాట్లాడుతూ సివి రామన్ పూర్తి పేరు డాక్టర్ చంద్రశేఖర్ వెంకటరామన్ ఈయన చిన్న తనం నుండే సైన్స్ పట్ల ఆకర్షితుడయ్యాడని సైన్స్ నా మతం జీవితాంతం దానినే ఆరాధిస్తానని చెప్పిన విజ్ఞాన గని అని అన్నారు. సివి రామన్ రాసిన గ్రంథాలు కాంతి వివర్తనం, ఆకాస్టిక్ నాద తరంగ శాస్త్రం, మొదలగు గొప్పవైన రచనలు కూడా చేశారని చెప్పారు. మీరు కూడా గొప్పవైన మేధావులుగా ఎదగాలని గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర దేశ అభివృద్ధి పథంలో మీ సేవలు ఉండాలని రాబోయే తరాలకు మీరు వారదలుగా ఎదగాలని విద్యార్థిని విద్యార్థులకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ రవీందర్, వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి, సమీరా, వాణి, శివ, రాజు, ఆయేషా, జ్యోష్ణ దేవి, శబిరుద్దీన్, ఎండి కలీం పాషా శ్రీకాంత్, రామస్వామి, భాస్కర్ లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి యువకుల చేయూత



చిట్యాల, నవంబర్ 7 మేజర్ న్యూస్: మండలంలోని చల్లగరిగ గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన కొల్లూరి బాబు అనే వ్యక్తి గుండెపోటుతో మృతి చెందగా కాలనీకి చెందిన యువకులు గురువారం మృతుని కుటుంబానికి రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. గతంలో కొల్లూరి బాబు కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడు. కొల్లూరి బాబు తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా గుండెపోటుతో కొల్లూరి బాబు పది రోజుల క్రితం మృతి చెందాడు. కుటుంబ పరిస్థితిని చూసి చెలించిన కాలనీ యువకులు కలిసి ఆ కుటుంబానికి అండగా పది వేల రూపాయల ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు.

### మోడల్ స్కూల్లో అధ్యాపకుల కోసం

## దరఖాస్తుల ఆహ్వానం

భూపాలపల్లి రూరల్ (మహాముత్తారం) నవంబర్ 7 మేజర్ న్యూస్ సూర్య: మహాముత్తారం మండలం దుబ్బలపాడు తెలంగాణ మోడల్ స్కూల్ లో గంటల ప్రాతిపదికన పనిచేయుటకు పీజీటీ ఇంగ్లీష్ పీజీటీ జువాలాజీ పోస్టులకు ఆసక్తి కల అభ్యర్థుల నుండి దరఖాస్తులు చేసుకోవచ్చని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భూక్య రవి ఒక ప్రకటన తెలిపారు. ఎంపికైన అధ్యాపకులకు గరిష్ట వేతనం 18200/- రూపాయలు ఉంటుందని, అర్హత ఎంఎస్ సీ బీఈడీ అర్హత ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవలసినదిగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భూక్య రవి తెలిపారు. ఈనెల 11న పాఠశాలలో ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో డెమో కు రావాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## మండల వ్యాప్తంగా కొనసాగుతున్న ఇంటింటి సర్వే

### సర్వే ప్రక్రియను పరిశీలించిన ఎంపీడీవో



గణపురం నవంబర్ 07 మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వే రెండవ రోజు కొనసాగింది. మండల కేంద్రంలో సర్వే ప్రక్రియను ఎంపీడీవో ఎల్ భాస్కర్ పర్యవేక్షించారు. ఎన్యుమరేటర్లు వారికి కేటాయించిన కాలనీల్లో సర్వే ప్రారంభించి ప్రతి ఇంటికి స్టిక్కర్లు వేస్తున్నారు. గ్రామపంచాయతీ నుండి జాబితా సేకరించి ఈ ప్రక్రియ ప్రారంభించారు. గ్రామపంచాయతీ జాబితాలో లేని ఇండ్లను కూడా గుర్తించి వాటికి స్టిక్కర్లు అంటిస్తున్నారు. మండల వ్యాప్తంగా ఇండ్ల గుర్తింపు ప్రక్రియ గురువారంతో ముగియనుంది. సర్వే ప్రక్రియను ఎంపీడీవో ఎల్ భాస్కర్ పర్యవేక్షించి ఎన్యుమరేటర్లకు పలు సూచనలు చేశారు. సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు

## సూర్య నాయక్ తండాలో ఉచిత కంటి పరీక్ష శిబిరం



శాయంపేట, నవంబర్ 7,( సూర్య న్యూస్) : మండలంలోని సూర్య నాయక్ తండాలో గ్రామ యూత్ అధ్యక్షుడు తీన్మార్ జై ఆధ్వర్యంలో లయన్ విజన్స్ క్లబ్ వారు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జై మాట్లాడుతూ తండాలో లయన్ విజన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషం అన్నారు. ఈ క్యాంపులో సూర్యా నాయక్ తండ, గంగిరేణి గూడెం, గొల్లపల్లి, నిజాంపల్లి గ్రామ ప్రజలు పాల్గొని వారి యొక్క కంటి సమస్యలను డాక్టర్లకు చూపించుకున్నారు. కంటి పరీక్షలలో ఆపరేషన్ అవసరమున్న వారికి ఉచితంగా ఆపరేషన్ కూడా చేయడం జరుగు తుందని తెలిపారు. ఇట్టి శిబిరంలో 70 మంది కంటి పరీక్షలు చేయించుకోగా 50 మందికి ఆపరేషన్ చేసి ఉచితంగా కంటి అద్దాలను, మందులను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం మహాదేవపూర్ లయన్స్ క్లబ్ జనరల్ సెక్రెటరీ లయన్ గుంటోజు వెంకన్న ఆప్తాలమిక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు యువత సహకరించాలి

### కాంగ్రెస్ యూత్ మండల నాయకులు మంద నరేష్



చెన్నారావుపేట నవంబర్ 7 (సూర్య మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు గ్రామాలలోని యువత సహకరించాలని కాంగ్రెస్ యూత్ మండల నాయకులు మంద నరేష్ కోరారు. గురువారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణనతో పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు ఈ గణన ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. కావున దీనిని విజయవంతం చేయడానికి ప్రతి కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి ఎన్యుమెటర్లకు సహకరించాలని ఆయన కోరారు.





# కన్నుల పండువగ శివాలయ ప్రతిష్ఠ మహోత్సవాలు

**వైభవంగా విగ్రహాల ఊరేగింపు-మంగళ హారతులతో స్వాగతించిన భక్తులు**

**హోమాలు, ప్రత్యేక పూజలు... మహా అన్నప్రసాద వితరణ**

ఆత్మకూరు నవంబర్ 07,(సూర్య న్యూస్): మండల కేంద్రంలో మహిమాన్వితమైన పంచకూట పార్వతీదేవి సమేత మహా దేవ స్వామి ఆలయ ఉన్న ప్రతిష్ఠ మహోత్సవాలు గురువారం వైభవంగా జరిగాయి వేద పండితులు శివ కిరణ్ శర్మ ఆధ్వర్యంలో హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు రవీందర్ శర్మ, శ్రావణ్ శర్మ, శరత్ శర్మ ఆలయం లో ప్రతిష్టించాల్సిన పార్వతీ మాత,





గణపతి కుమారస్వామి నవగ్రహ విగ్రహాలను గ్రామంలోని పురవీధులలో భక్తజన సందోహం నడుమ ఊరేగించారు. ప్రత్యేక రథం ఏర్పాటు చేసి పూలతో అలంకరించి రథం పై విగ్రహాలను ఏర్పాటు చేసి విగ్రహాలను ఊరేగించారు. భక్తులు రథం కు హారతులు ఇచ్చారు. మహిళలు కోలాటాలు నృత్యాలు చేస్తూ భజనలు చేశారు. ఆలయం లో విగ్రహాల కు శయ్యాది వాసం నిర్వహించారు. భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వేకు ప్రజలు సహకరించాలి

**చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ**



చెన్నారావుపేట నవంబర్ 7 (సూర్య మేజర్ న్యూస్): కుల గణన సర్వేకు గ్రామాలలోని ప్రజలు సహకరించాలని చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో కుల గణన సర్వేలో భాగంగా ఇంటింటికి నిర్వహిస్తున్న స్టిక్కరింగ్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. గ్రామాలలోని ప్రజలు సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనంతరం సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి చేరాలు, గ్రామ కారోబార్ కరెడ్ల రాజు, పడిదం సునీల్, గ్రామపంచాయతీ సిబ్బంది బోనగిరి కొమ్మాలు, మేడి ఎల్లగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

**కాంగ్రెస్ జిల్లా నాయకులు పుల్లూరి బాబురావు**



రేగొండ, నవంబర్ 07(మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు పుల్లూరి బాబురావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదేశాల మేరకు ఈరోజున తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఎంఎల్ఏ గండ్ర రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రక్తదానం చేయడం ఆరోగ్యానికి మంచిదని, రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. భూపాల్ పల్లి 100 పడకల హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ నవీన్ సమక్షంలో ఎంజీఎం సిబ్బంది రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న గుడ్ లైఫ్ స్కూల్ ఆవరణంలో ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. యువత అధిక సంఖ్యలో తరలివచ్చి రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలతో నివాళులు



చిట్యాల, నవంబర్ 7 మేజర్ న్యూస్: మండల కేంద్రంలో స్టూడెంట్ దినోత్సవం సందర్భంగా గురువారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు పుల్ల మల్లయ్య మాట్లాడుతూ అంబేద్కర్ 7-11-1900 సంవత్సరంలో మహారాష్ట్రలోని పాఠశాల లో చేరాడని చెప్పారు. పట్టుదలతో ప్రారంభించి ఉన్నంత చదువులు చదివి భారత రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన మహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్, జిల్లా, మండల నాయకులు గుర్రపు రాజేందర్, కనకం తిరుపతి, పుల్యాల సురేష్, గుర్రపు తిరుపతి, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యుమరేటర్ల సర్వే పరిశీలన



పర్వతగిరి (నవంబర్ 7 )సూర్య న్యూస్ : పర్వతగిరి మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్యుమరేటర్లు సర్వేను ప్రారంభించారు ఆ సర్వేను మండల ప్రత్యేక అధికారి నీరజ మరియు ఎంపీడీవో శంకర్ గోపనపల్లి అనంతారం కొంకపాక గ్రామాల్లో ఇంటింటికి స్టిక్కర్లు మరియు ఇంటి యజమాని వివరాలను ఎ న్యుమరేటర్లు ఎలా నమోదు చేస్తున్నారని పరిశీలించారు. ఎన్యూరేటర్లు సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. శుక్రవారం లోగా స్టిక్కర్లు మరియు ఇంటి యజమాని వివరాలు నమోదు అన్ని గ్రామాల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక్క అన్యుమిరేటర్ పరిధిలో ఉన్న అన్ని కుటుంబాల పూర్తి వివరాలు సేకరించాలని ఎన్యుమేటర్లను ఆదేశించారు .ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్ ఆయా గ్రామాల కార్యదర్శులు దివ్య పాషా సదానందం తదితరులు పాల్గొన్నారు.

## సన్నవడ్లను గుర్తించే క్యాలిఫర్స్ మిషిన్ల పంపిణీ



స్టేషన్ ఘనపూర్, నవంబర్7,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి ఆదేశాల మేరకు మార్కెట్ సెక్రెటరీ జన్ను భాస్కర్ సన్న వడ్లను గుర్తించే క్యాలిఫర్స్ అలాగే తేమ గుర్తించే మిషిన్లను ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల సమక్షంలో మిషిన్లతో సన్న ధాన్యం పరిమాణాన్ని అదేవిధంగా దొడ్డు వడ్ల తేమను పరీక్షించి వారికి అవగాహన కల్పించి వాటిని అందజేశారు. ఈ సందర్భంగా సెక్రెటరీ మాట్లాడుతూ క్యాలి ఫర్స్ మిషిన్ల ద్వారా పొడవు 6 ఎంఎం అడ్డం 2 ఎంఎం సైజు కలిగిన ధాన్యాన్ని సన్న వడ్లుగా గుర్తించడం జరుగుతుందన్నారు.కావున కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సన్న వడ్లను గుర్తించే విధంగా ఈ మిషిన్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెట్ పరిధిలోని చిల్పూర్, స్టేషన్ ఘనపూర్,జఫర్గఢ్ మండలాల పరిధిలో ఉన్నటువంటి అన్ని ఐకేపీ కొనుగోలు కేంద్రాలకు క్యాలిఫర్స్ మిషిన్లు అందజేయడం జరుగుతుందని సెక్రెటరీ జన్ను భాస్కర్ తెలియజేశారు.

## కరాటే శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలి

**మాస్టర్ కరాటే శ్రీనివాస్**

**ప్రభుత్వ పాఠశాలలో కరాటేశిక్షణ ప్రారంభం**



భూపాలపల్లి టౌన్, నవంబర్ 7, మేజర్ న్యూస్ సూర్య : ప్రస్తుత పరిస్థితుల్లో బాలికలకు కరాటే, కుంగ్ ఫూ మార్షల్ ఆరట్స్ శిక్షణ తప్పనిసరని సీనియర్ మాస్టర్, ఆల్ స్టైల్ మార్షల్ ఆరట్స్ జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటే శ్రీనివాస్ ( మాదాసి ) అన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం రాణి లక్ష్మి భాయి స్వీయ ఆత్మరక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయగా అందులో భాగంగా భూపాలపల్లి మండలం కమలాపూర్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం మాస్టర్ శ్రీనివాస్ కరాటే శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాస్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆత్మ సంరక్షణలో భాగంగా తమను తాము కాపాడుకొనేందుకు ఆరోగ్యం కొసం మార్షల్ ఆరట్స్ దోహదం చేస్తుందని అన్నారు. జిల్లాలో అనుభవం కలిగిన మాస్టర్ లతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని విద్యార్థినులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మాస్టర్ శ్రీనివాస్ తెలిపారు.

# పాత్రికేయుల సంక్షేమాన్ని పాలకులు పట్టించుకోవాలి

**ఎన్ యూ జే జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగొని**

**ములుగు జిల్లా టి.ఎస్.జే.యూ జిల్లా కమిటీ ఎన్నిక**

**స్థానిక పత్రికల ఎంప్యానెల్ మెంట్ వెంటనే చేపట్టాలి**

**పాత్రికేయుల సంక్షేమం ప్రభుత్వ పర్యవేక్షణలో జరగాలి**




ములుగు, సూర్యప్రతినిధి నవంబర్,7 (మేజర్ న్యూస్): గత రెండు దశబ్దాలుగా జర్నలిస్టుల సంక్షేమం సంకట స్థితిలో కోరి తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కమిటీల పేరుతో కాలయాపన చేయడం వల్ల జర్నలిస్టుల సమస్యలు పెరుగుతున్నాయని అందుకోసం ప్రభుత్వ పర్యవేక్షణలో జర్నలిస్టుల సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమ,లు చెయ్యాలని ఎన్.యూ.జే. జాతీయ ఉపాధ్యక్షుడు పురుషోత్తం నారగొని అన్నారు. జర్నలిస్ట్ ఉద్యమ నిర్మాణంలో భాగంగా తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ములుగు జిల్లా కమిటీ ములుగులో జరిగింది.

ఈ సందర్భంగా పురుషోత్తం నారగొని మా ట్లాడుతూ గత ప్రభుత్వాల నిర్వాకం వల్ల జర్నలిస్టులు ఎన్నో ఆర్థిక, సామా జిక సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఈ పరిస్థితుల్లో జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం చురుకుగా ముందుకు రావాలని పురుషోత్తం నారగొని సూచించారు. ప్రభుత్వం ఒక్క జర్నలిస్టు యూనియన్ను మాత్రమే నమ్ముకుంటే, గత ప్రభుత్వం లాగా నట్టేట మునుగుతుందని అన్నారు. ప్రభుత్వ కమిటీలలో అన్ని రిజిష్టర్డు యూనియన్లకు భాగస్వామ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న స్థానిక పత్రికల ఎంప్యానెల్ మెంట్ వెంటనే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

**ములుగు జిల్లా టి.ఎస్.జే.యూ కమిటీ**

ములుగు జిల్లా టి.ఎస్.జే.యూ జిల్లా కమిటీ ఎన్నికలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ ఎన్నికలో చల్లగురుగుల రాజు అధ్యక్షుడిగా, సంగ రంజిత్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. గౌరవాధ్యక్షులుగా పి నగేష్, ఉపాధ్యక్షులుగా ఏ నరేష్, ఎన్ హరినాథం గౌడ్, కే మహేందర్, ఎస్ కిరణ్, జాయింట్ సెక్రటరీగా పి హరీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా టి రాజు, ఎండి హజీజ్, జగన్ కే రాజు, కోశాధికారి పి.స్వామి, ఈసీ మెంబర్లుగా ఆర్ కుమారస్వామి, కే అనిల్ కుమార్, కే రవి, ఎస్ సామరాజు, ఏ కోటి ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ త్వరలోనే జర్నలిస్టుల సంక్షేమం కోసం కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలులోకి తీసుకురావాలని అనిల్ కుమార్ అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి పి శ్రీనివాస్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## వరి పంటల సాగును పరిశీలించిన శాస్త్రవేత్తలు



చిట్యాల, నవంబర్ 7 మేజర్ న్యూస్: మండలంలోని నవాబుపేటలో గురువారం శాస్త్రవేత్తలు వరి పంట సాగును పరిశీలించారు. నవాబుపేట గ్రామానికి చెందిన యువ రైతు పొన్నం అశోక్ సాగు వేసిన వరి వంగడాలను ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం డాక్టర్ దిలీప్ కుమార్, డాక్టర్ నాగభూషణం, డాక్టర్ విశ్వతేజ లతో పాటు జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్ పరిశీలించారు. వరి నూతన వంగడాలు చిరు సంచులు కే ఎన్ ఎం12510 రకం పంట కాలం 135,రోజులు అధిక దిగుబడి సాధించాడు. దీంతో రైతు వరి పొలం సాగు చేసిన తీరు మెలుకువలు అడిగి తెలుసుకున్నారు. అధిక దిగుబడి సాధించేందుకు రైతులు కొత్త వంగడాలు సాగు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి, రాఘవరెడ్డి, కనుకుల రామ్ రెడ్డి, పొన్నం నర్సయ్య, పింగిలి శ్రీనివాస్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి ని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఉప ముఖ్య మంత్రి తాటికొండ రాజయ్య



వేలేరు నవంబర్ 07 సూర్య న్యూస్: వేలేరు మండలంలోని అనారోగ్యంతో మృతి చెందిన సలీం మృతదేహం వద్ద మాజీ ఎమ్మెల్యే రాజయ్య నివాళులర్పించారు. గురువారం ఆయన పార్టీ నాయకులతో కలిసి సలీం కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. బీఆర్ఎస్ మండల ఇంచార్జి భూపతి రాజు, మండల కో ఆర్డినేటర్ గోవింద సురేష్,మాజి సర్పంచ్ మాధవ రెడ్డి,మాజి కో అప్షన్ జానీ,మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఫరూక్, రాజు,తదితరులు పాల్గొన్నారు.

# వరి కల్లాలను పరిశీలించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



## పండిన ప్రతి గింజ కొనాలి,మద్దత్తు ధరతో పాటు బోనస్ ఇవ్వాలి: ఎర్రబెల్లి డిమాండ్



వర్దన్నపేట.నవంబర్07(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట మండలంలోని రాందాన్ తండాకి వెళుతున్న మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు తమ వాహనాన్ని ఆపి తమ గోడు వెళ్ళబోసుకున్న ఇల్లంద రైతులు. తాము పండించిన పంటకు ఈ ప్రభుత్వం 500 బోనస్ ఇవ్వకపోగా, కనీసం మద్దతు ధర కూడా ఇస్తలేదు అని ఈ ప్రభుత్వం రైతులకు ఎలాంటి సహాయం చేయకపోగా ఉన్నవాటిని కూడా తీసేస్తుంది రైతుబంధు బంధు పెట్టింది, రుణమాఫీ ఎగ్గొటింది ఇక ఈ ప్రభుత్వం పై తమకి నమ్మకం పోయి చేసేది ఎంలేక తాము పండించిన పంటలను ప్రయివేటు వ్యక్తులకు అమ్ముకుంటున్నామని, కొనుగోలు సెంటర్ ప్రారంభించి నెల రోజులు గడుస్తున్న ఇప్పటివరకు ఒక్క గింజ కొనటం లేదని వారి గోడును వెళ్ళబోసుకున్నారు వడ్లకొనుగోలులో అప్పటి ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కూడా కొంటె ఈ ప్రభుత్వం తడిసిన ధాన్యం అని తేమ శాతం ఉంది అని అన్ని కొర్రిలు పెట్టి కనీసం ఇప్పటి వరకు వరి కొనుగోలు సెంటర్లు ప్రారంభించక రైతులను ఆగం చేస్తుంది అని వడ్లు ఆరబోసి ప్రయివేటు వాళ్ళకి అమ్ముకుంటేనే ఎక్కువ లాభం వస్తుంది అని రైతులు అనిమిరెడ్డి రాజమల్లయ్య ప్రవీణ్ తమ గోడు వెళ్ళబోసుకోగా అనంతరం గ్రామంలో వరి కల్లాలను పరిశీలించి, పండిన ప్రతీ గింజ కోనేవరకు ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు అని కచ్చితంగా పండిన ప్రతి గింజ కొనాలి,మద్దత్తు ధర తో పాటు బోనస్ ఇవ్వాలి, పూర్తిగా రుణమాఫీ చేయాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి రాష్ట్ర సహాయ కార్యదర్శి గా దిగజర్ల శ్రీనివాస్



మరిపెడ,నవంబర్,07,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మరిపెడ మున్సిపల్ కేంద్రానికి చెందిన దిగజర్ల శ్రీనివాస్ ఎంపిక అయ్యారు. గత దశాబ్ద కాలంగా సంఘం అభ్యున్నతికి కృషి చేస్తూ పద్మశాలి ల హక్కుల సాధనకు కృషి చేసినందుకుగాను వారిని గుర్తించి రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తన ఎంపిక కు సహరించిన,రాష్ట్ర అధ్యక్షులు వల్లకంటి రాజ్ కుమార్,జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న,జిల్లా ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణ,కోశాధికారి పెండెం రమేష్ లతో పాటు మహబూబాబాద్ జిల్లా, మరిపెడ పద్మశాలి ప్రతినిధులకు,కులస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలి సంఘం అభ్యున్నతికి కృషి చేస్తానని ఆయన తెలిపారు

# రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు కంబాలపల్లి పాఠశాల విద్యార్థి ఎంపిక



మహబూబాబాద్,నవంబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య):-వరంగల్ జిల్లాలో బుధవారం జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఖో ఖో పోటీలలోమొదటి స్థానం సాధించి నవంబర్ 15,16,17 తేదీలలో తాండూర్లో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో వరంగల్ జిల్లా నుండి జడ్పీహెచ్ఎస్, కంబాలపల్లి విద్యార్థి కారం ముఖేశ్ పాల్గొననున్నట్లు పాఠశాల ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయులు ఎస్.విష్ణువర్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని, పి.ఈ.టి ఏమ్.వెంకటేశ్వర్లు లను అభినందించారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు ఆర్ .శ్రీధర్ రెడ్డి, జి. ఉప్పలయ్య, సోహెన్ బీ, కె.శ్రీనువాసరావు ,తిరుపతి, శివరాణి ,సోమేశ్వర్ ,ఝాన్సీ, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి ,వీరభద్రం, యుగేందర్ ,కవిత మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# బీఎస్పీకి పరశురాములు రాజీనామా



మరిపెడ,నవంబర్ 07,మేజర్ న్యూస్ (సూర్య):బహుజన సమాజ్ పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి, డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ పదవికి ,పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు ఐనాల పరశురాములు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సవత్సరాలుగా పార్టీ నిర్మాణానికి పగలు,రాత్రి శ్రమించి శక్తి వంచన లేకుండా కృషి చేశానని ప్రస్తుత పరిస్థితులు,కొన్ని అనివార్య కారణాలతో పార్టీని వీడుతున్నట్లు తన రాజీనామా లేఖను రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ కు పంపానని తెలిపారు.ఇన్ని సంవత్సరాలుగా నన్ను నమ్మి నాతో కలిసి పనిచేసి నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇకనుండి రాజకీయాలు కాకుండా సేవభావంతో అందరి మధ్యనే ఉంటానని తెలిపారు

# కుల గణనలో 'బెస్త 'కులస్థులంతా పాల్గొనాలి

## గంగపుత్ర (బెస్త)సంఘు కార్యదర్శి సింగరంశ్రీనివాస్



తొర్రూర్, నవంబర్ 7మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్రప్రభుత్వం నవంబర్ 6 నుండి 21వరకు రాష్ట్ర ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న సమగ్ర కుల గణనలో బెస్త కులస్తులంతా స్వచ్ఛందంగా పాల్గొనాలని గంగపుత్ర (బెస్త)సంఘంకార్యదర్శి సింగరం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని గుర్తురుగ్రామంలో స్థానిక గంగపుత్ర సంఘంఏర్పాటుచేసిన సమావేశంలోగంగపుత్ర సంఘంఅధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ అధ్యక్షతన వహించిన సమావేశంలోముఖ్య అతిథులుగా గుర్తూరు మత్య్స పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పిల్లి నాగరాజు,మాజీ సొసైటీఅధ్యక్షులు సింగరంకుమార్, సింగరం శ్రీనివాస్ లు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోఉన్నటువంటి గంగపుత్ర(బెస్త) కులస్తులందరికీ రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు ఏర్పాటు చేసిఉండాలని కోరారు. బుధవారం నుండి చేపట్టిన కుల గణనలో బెస్తకులస్తులు ఏలాంటి సందేహాలకు అపోహలకు తావులేకుండా స్వచ్ఛందంగా పాల్గొని కులవృత్తి చాపల పెంపకంఅని,అలాగే అధికారులు అడిగేదాదాపు 75 ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పాలన్నారు.ముఖ్యంగా ప్రతి ఒక్కరూ కులంబెస్తా,వృత్తి చేపలు పట్టడంఅని చెప్పాలని కోరారు.అలాగే కుల గణన సర్వే ఒకనెలలో పూర్తయిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ని బట్టిఅన్ని స్థానాల్లో బరిలో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలోసొసైటీ డైరెక్టర్లు సింగరం కిరణ్ కుమార్,మురళి,పిల్లి ప్రశాంత్,మాజీ స్థానిక అధ్యక్షులు పిల్లి భయాలు, ఐలయ్య,సంఘ సభ్యులు చందర్,బిక్షపతి,మల్లయ్యతదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు ఘనంగా ప్రారంభం



మహబూబాబాద్, నవంబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక జడ్పిహెచ్ఎస్కంకర బోర్డ్ హైస్కూల్లో గురువారం జన విజ్ఞాన వేదిక మహబూబాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను లాంచనంగా ప్రారంభించారు. పాఠశాల హెచ్ఎం మాలోత్ కోట్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పిల్లలు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవడానికి జన విజ్ఞాన వేదిక పనిచేస్తుండడం మంచి అవకాశమని, చెకిముకి పరీక్ష ప్రారంభోత్సవం తమ పాఠశాలను ఎన్నుకోవడం హర్షణీయమని, ధన్యవాదాలు తెలిపారు. సీనియర్ సభ్యులు, రిటైర్డ్ ప్రిన్సిపల్, ప్రతాపని మంగపతి రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులను ఉద్దేశించి, సైన్స్ అనేది వాస్తవమని, నమ్మకానికి వాస్తవానికి తేడా ఉంటుందని, అర్థం చేసుకోవడానికి శాస్త్రీయ దృక్పథం అవసరమని, ఆ శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థి దశ నుంచి కలిగించేందుకు జన విజ్ఞాన వేదిక పనిచేస్తుందని, ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించి పిల్లలకు దోహదపడుతుందని,హాతెందులో భాగంగానే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం రాష్ట్ర బాధ్యులు తడకమల్ల బ్రహ్మం, యర్రంరెడ్డి ఉమాదేవి, సీనియర్ పూర్వ అధ్యక్షులు, మైస నాగయ్య, మహబూబాద్ జిల్లా అధ్యక్షులు, సాహితీ శ్రీనివాస్,హా ఆరోగ్య పర్యావరణ కన్వీనర్, జంపాల యాకయ్య,హామహబూబాద్ మండల అధ్యక్షులు, బండి నరేందర్ రెడ్డి,హామహబూబాద్ మండల ప్రధాన కార్యదర్శి, రాధారపు సునీత, సీల్డ్ పరీక్ష పత్రాలను పిల్లల ముందు తెరిపించి, పరీక్ష నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# స్వతంత్ర్య సమర యోధులను విద్యార్థులు తప్పక స్మరించుకోవాలి




## స్థానిక గీతాంజలి పాఠశాలలో విప్లవభావాల పితామహుడు బిపిన్ చంద్రపాల్ 165 వ జయంతి వేడుకలు

మహబూబాబాద్, నవంబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య):-స్వతంత్ర్య సమరయోధులు, విప్లవభావాల పితామహుడు బిపిన్ చంద్రపాల్ 165 వ జయంతిని గురువారం నేతాజీ సేవా సమితి మానుకోట వారి ఆధ్వర్యంలో స్థానిక గీతాంజలి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గీతాంజలి స్కూల్ డైరెక్టర్ రామకృష్ణ మాట్లడుతూ గొప్ప గొప్ప స్వాతంత్ర్య సమరయోధుల జీవిత ఘాదలను గురించి విద్యార్థులకు తెలియజేస్తున్నందుకు నేతాజీ సేవా సమితి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నేతాజీ సేవా సమితి వ్యవస్థాపకులు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ స్వతంత్ర్య సమర యోధులను విద్యార్థులు తప్పక స్మరించుకోవాలని మాట్లాడుతూ వారిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో నేతాజీ సేవాసమితి ఉపాధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి వివేక్, ఉప కార్యదర్శి గంగాధర్, కోశాధికారి రోహిత్, కన్వీనర్ బోనగిరి లక్ష్మీనారాయణ, కో కన్వీనర్ రామకృష్ణ, సామ శ్రీనివాస్, విశ్రాంత సైనికులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు...



# ప్రభుత్వ అనుమతి లేకుండా జీరో దందా



**- కమిషన్ పేరుతో రైతు జేబుకు చిల్లు**

**- సీపీఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ**

**- ఆర్ఐకి వినతి పత్రం అందజేత**

మరిపెడ,నవంబర్ 07,మేజర్ న్యూస్(సూర్య):అక్రమ వ్యాపారాలను,జీరో దందాల నుండి రైతులను కాపాడాలని కోరుతూ సీపీఐ మరిపెడ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మరిపెడ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ మాట్లాడుతూ మరిపెడ మండల కేంద్రంలో,చుట్టు ప్రక్కల గ్రామాలలో రైతులకు చేతికి వచ్చిన పంట పత్తి,వరి ధాన్యాలను గ్రామాలలో కొంత మంది దళారులుగా మారి పత్తిని ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా జీరో వ్యాపారం చేస్తు 6200-6400 పత్తిని కోమగోలు చేసుకుంటు కనీసం సీసీఐ మద్దతు ధర 7500 ఇవ్వకుండ రైతులను మోసం చేస్తూ తూకంలో మోసం చేస్తున్నారు. అమయకులైన రైతులను వ్యాపారులు దోచుకోవడం జరుగుతుందన్నారు.

అదే విధంగా మండల కేంద్రం లో షాపులను ఏర్పాటు చేసుకొని అనుమతులు లేకుండా పత్తిని కొనుగోలు చేస్తున్నారని అన్నారు.కొన్ని గ్రామాలలో ఐకెపి సెంటర్లు లేని చోట వ్యాపారులు ధాన్యం కొనుగోలు చేస్తున్నారని. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోని రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి రషీద్,కర్ణ,వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు

# పంట మనది ఆదాయం వాళ్లదా?



**పక్క మార్కెట్ గుమస్తాల్లాగా పని చేయకండి!**

**గార్ల బయ్యారంలో మార్కెట్ వనరులు దండిగా ఉన్నాయి**

**వ్యాపార లైసెన్సులు కావాలంటే 20 రోజుల్లోనే ఇస్తాం**

**మన మార్కెట్ ను మనమే అభివృద్ధి చేసుకుందాం**

**అన్నదాతలకు అండగా ఉందాం**

**అక్రమ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాము**

**వ్యవసాయ మార్కెట్ యార్డ్**

**కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు**

బయ్యారం నవంబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలం కేంద్రంలో మార్కెట్ యార్డ్ గోడౌన్ లో స్థానిక వ్యాపారస్తులతో సెక్రటరీ సుచరిత నరేష్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు మాట్లాడుతూ మన మార్కెట్ ను మనమే అభివృద్ధి చేసుకుందామని ఇల్లందు మార్కెట్ పరిధిలోని వ్యాపారస్తులందరూ, ఒక్క తాటి మీదకు వచ్చి స్థానికంగా పండించిన పంటలను ఇల్లందు మార్కెట్ కి తీసుకువచ్చి జరపాలని అలా జరపడం ద్వారా రైతులకు మరియు వ్యాపారస్తులకు తగిన లాభాలు వస్తాయని తద్వారా మార్కెట్ ఎదుగుదలకు తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. అలా కాకుండా వ్యాపారస్తులు ఎవరైనా రైతులను మోసపూరితంగా నకిలీ కాంటాలు పెట్టి వారి దగ్గర తక్కువ ధరకు కొనుగోలు చేస్తే చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని వారన్నారు. అలాగే లైసెన్స్ విషయంలో వ్యాపారస్తులు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నేరుగా వ్యవసాయ మార్కెట్ కమిటీకి వచ్చి వివరాలు తెలుసుకుని తమ వ్యాపార లైసెన్స్ పొందవచ్చు అన్నారు అవసరమైతే మార్కెట్ సిబ్బంది మీ వద్దకు వచ్చి లైసెన్స్ ఏవిధంగా తీసుకోవాలో తెలియజేస్తారని వారన్నారు. అలాగే వ్యవసాయ శాఖ మార్కెట్ సెక్రటరీ నరేష్ కుమార్ మాట్లాడుతూ గార్ల బయ్యారం మండల పరిధిలో ఎక్కువ శాతం మొక్కజొన్న పంటను పండిస్తున్నారని స్థానికంగా వ్యాపారులలో ఇక్కడ మార్కెట్ పరిధి కాకుండా సుదూర ప్రాంతాలైన ఖమ్మం మార్కెట్ కు తరలించి వారికి గుమస్తా గిరి చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లందు మార్కెట్ ని అభివృద్ధి చేయాలంటే ఇక్కడ ఆదాయాన్ని ఇక్కడే వర్తింపజేస్తే మార్కెట్ అభివృద్ధి చెందుతుందని, అలా చేయకుండా పక్క మార్కెట్లకు గుమస్తగిరిలు చేసుకుంటూ పోతే మనము భవిష్యత్తులో ఎప్పటికీ అభివృద్ధి చెందలేమన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో మన మార్కెట్ పరిధి చాలా విస్తృతమైందని మొత్తం ఇల్లందు నియోజకవర్గంలో 8 మండలాలు ఉన్నాయి అందులో గార్ల బయ్యారం మండలంలో ఎక్కువగా మొక్కజొన్న ధాన్యం పండుతుందని ఆ పండిన ధాన్యం మొత్తం ఆదాయం ఇల్లందు మార్కెట్ కమిటీకి రావాలంటే తప్పని సరిగా లైసెన్సు ఉంటే ఆదాయం మన మార్కెట్ కి వస్తుంది కాబట్టి తద్వారా మార్కెట్ కమిటీ అభివృద్ధి చెంది మరిన్ని అవకాశాల్ని కల్పిస్తుంది అన్నారు. గడిచిన వారం రోజుల నుంచి అనేక ఒత్తిడీలు తలెత్తున వాటన్నిటిని ఎదుర్కొని ఎవరైతే లైసెన్స్ తీసుకోకుండా వ్యాపారం చేస్తున్నారో వారికి రసీదు ఇస్తూ, భవిష్యత్తులో లైసెన్స్ తీసుకోవాలని దాని వల్ల కలిగే ప్రయోజనాలను ఎప్పటికప్పుడు వారికి తెలియజేస్తూ, అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డ్ సెక్రటరీ సుచరిత, నరేష్ కుమార్, వ్యాపారస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు..



## ధాన్యం కొనుగోలు సెంటర్లలో కనీస వసతులు ఏర్పాటు చేసుకోవాలి

**అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అజ్మీర శ్రీనివాస్**





గూడూరు నవంబర్ 7 మేజర్ న్యూస్( సూర్య): వరి కొనుగోలు సెంటర్లలో కనీస వసతులు ఏర్పాటు చేసుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మహబూబాబాద్ అజ్మీర శ్రీనివాసరావు అన్నారు గురువారం రోజు వానాకాలం సీజన్ కి గాను వరి ధాన్యము కొనుగోలు విషయంలో గూడూరు మండల వ్యాప్తంగా కొనుగోలు చేసే అన్ని పిపిసి సెంటర్స్ ఇన్చార్జిలకు , ట్యాబ్ ఎంట్రీ ఆపరేటర్లకు గూడూరు రైతు వేదికలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి వరి కొనుగోలు చేసే క్రమంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, రైతులకు తగిన సదుపాయాలు చేయడం వంటి సూచనలు చేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మహబూబాబాద్ అజ్మీర శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు చేసే సమయంలో ముందస్తుగా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు సెంటర్లలో కనీస వసతులు ఏర్పాటు చేసుకోవాలని అదేవిధంగా రైతులకు 17 తేమశాతం మించకుండా వరి కొనుగోలు కేంద్రానికి నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యాన్ని తీసుకురావాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ ,ఇన్చార్జి తహసిల్దార్ కోమల ఐకెపి ఎపిఎం రవీందర్ , ఏఈవోలు సొసైటీ కార్యదర్శి, గిరిజన కోఆపరేటివ్ సెంటర్ వారు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేలోజనాభా వ్యత్యాసం రాకుండా ముదిరాజ్ అనే రాయించాలి-రాష్ట్రమోప కార్యదర్శితోట రమేష్



నెల్లికుదురునవంబర్ 7 మేజర్ న్యూస్(సూర్య) రాష్ట్ర మోప వ్యవస్థాపకులు పులి దేవేందర్ ఆదేశాల మేరకు సమగ్ర సర్వేలోముదిరాజులు జనాభా వ్యత్యాసం రాకుండాముదిరాజ్ అని రాయించాలని మోప రాష్ట్ర కార్యదర్శితోట రమేష్ అన్నారు.గురువారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసినవిలేకరులసమావేశంలోరమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సామాజికఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వేలో ప్రతి ముదిరాజుఫారం 7 కాలంలో ముదిరాజ్ అని రాయించాలని అన్నారు.గత సర్వేలోముతురాశి,తెనుగు,తెనుగోళ్లు,బంటు,ముత్రాసి అని రాయించడంతో జనాభా వ్యత్యాసం వచ్చిందనిఇప్పుడు జరుగుతున్న సర్వేలో అలాంటి పొరపాట్లు జరగకుండా ప్రతి ఒక్కరూ ముదిరాజ్ అని రాయించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు తోట నరసయ్య,తోట యాకయ్య,బత్తిని వెంకన్న,నారబోయినవెంకన్న, తోటఅనిల్,తోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే పారదర్శకంగా నిర్వహించాలి: జిల్లా పరిషత్ సీఈవో రామ్ రెడ్డి



దుగ్గొండి నవంబర్ 7.( మేజర్ న్యూస్) గ్రామాల్లో జరిగే కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా పరిషత్ సీఈవో రామ్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వెంకటాపురం, దుగ్గొండి గ్రామాల్లో జరిగే సమగ్ర కుటుంబ సర్వేను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రేపు సాయంత్రం వరకు అన్ని ఇండ్లకు స్టిక్కరింగ్ పూర్తి చేయాలన్నారు. శనివారం నుండి సర్వే ప్రారంభించాలని ఆయన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ గోవింద రాజన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి లెక్కల అరుంధతి, మండల పంచాయతీ అధికారి ఎం శ్రీధర్ గౌడ్, ఏ ఎస్ ఓ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన మున్సిపాలిటీ నిధులు విడుదల చేయాలి

### పురపాలక శాఖ సీడీఎంఏ ను కలిసిన మహబూబాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్



మహబూబాబాద్,నవంబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఏడు కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, వైకుంఠధామాలు నిర్మించి పూర్తి చేయడం జరిగింది కానీ అందులో 3 కోట్ల 20 లక్షలు స్టేట్ గ్రాంట్ నుండి విడుదల కానందున మున్సిపాలిటీ నిధుల నుండి 1 కోటి 90 లక్షల రూపాయలు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కు చెల్లించడం జరిగిందని అట్టి నిధులు వీలైనంత త్వరగా మహబూబాబాద్ మున్సిపాలిటీకి విడుదల చేయాలని, అలాగే మున్సిపాలిటీకి రావాల్సిన సుమారు 6 కోట్ల రూపాయల రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీని విడుదల చేయాలని, పట్టణ ప్రగతి నిధులు మున్సిపాలిటీకి రావాల్సి ఉన్నందున అట్టి నిధులను వెంటనే విడుదల చేయాలని, మున్సిపాలిటీ పరిధిలో ఎస్ డిఎఫ్ క్రింద సుమారు 20 కోట్ల రూపాయల పనులు చేపట్టడం జరిగింది కానీ అట్టినిధులు కూడా ఇంకా విడుదల కానందున త్వరగతిన నిధులు విడుదల చేయాలని హైదరాబాద్ లోని సీడీఎంఏ శ్రీదేవి ని కోరిన మహబూబాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న.

## అంబేద్కర్ వర్శిటీ డిగ్రీ ,కోర్సుల్లో ప్రవేశాల గడువు పొడిగింపు




మహబూబాబాద్,నవంబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య):-డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ డిగ్రీ (బీ.ఏ/బీ.కాం/బీ.ఎస్సీ)కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్సరం ప్రవేశాల గడువును నవంబర్ 15 వరకు పొడగించినట్లు విశ్వవిద్యాలయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. లక్ష్మణ్ నాయక్ మరియు అధ్యయన కేంద్రము కోఆర్డినేటర్ డా. బి. హత్తిరామ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా కోర్సుల్లో తెలంగాణ రాష్ట్రంలోని స్టడీ సెంటర్లలో చేరడానికి విద్యార్హతలు, ఫీజు, కోర్సులు తదితర వివరాలను www.braouonline.in; www.braou.ac.in లో పొందొచ్చునివెల్లడించారు. ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా ట్యూషన్ ఫీజును చెల్లించాలని, అంతకు ముందు చేరిన విద్యార్థులు సకాలంలో ఫీజు చెల్లించలేక పోయిన వారు కూడా నవంబర్ 15వహొతేదీ లోపు ట్యూషన్ ఫీజును ఆన్ లైన్ లో చెల్లించాలని తెలిపారు. పూర్తి సమాచారం కొరకు, ఆన్ లైన్ లో నమోదు తదితర అంశాలపై సందేహాలుంటే సమీపంలోని అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని లేదా విశ్వవిద్యాలయ హెల్ప్ డెస్క్ నంబర్లు: 7382929705, టోల్‌ఫ్రీ నెం.18005990101 లో సంప్రదించొచ్చునిసూచించారు.డిగ్రీ, పీజీ ఓల్డ్ బ్యాచ్ విద్యార్థులు రెండో, మూడో సంవత్సరంలో ఫీజు సకాలంలో చెల్లించలేక పోయిన వారు, 2015-16 విద్యాసంవత్సరం నుండి 2023-24 వరకు అడ్మిషన్ పొందిఉంటే నెట్ బ్యాంకింగ్/ క్రెడిట్/డెబిట్ కార్డ్ లేదా %ఋ% ఆన్ లైన్ ద్వారా ట్యూషన్ ఫీజు చెల్లించొచ్చు అని వివరించారు. ట్యూషన్ ఫీజు చెల్లించడానికి చివరి తేది నవంబర్ 15, 2024.

# భజరంగ్ యూత్ వారి ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడోత్సవాలు

### ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా తొర్రూర్ డిఎస్పి కృష్ణ కిషోర్

తొర్రూర్ నవంబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య తొర్రూర్ పట్టణ కేంద్రంలోని సాయి నగర్ గ్రౌండ్లో గురువారం భజరంగ్ యూత్ వారి ఆధ్వర్యంలో బేడ (బుడగ) జంగం క్రికెట్ క్రీడోత్సవాలు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా తొర్రూర్ డిఎస్పి కృష్ణ కిషోర్ పాల్గొని క్రికెట్ నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భజరంగ్ యూత్ మేనేజ్మెంట్ సభ్యులు భజరంగ్ యూత్ అధ్యక్షులు తుర్పాటి సతీష్,(టిఎస్ బిబిజెవైఏ) రాష్ట్ర కోఆర్డినేటర్ తుర్పాటి మెండిస్,తుర్పాటి శివ నీ అభినందించారు. యువత క్రికెట్ ఆడటం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి ఆరోగ్యం పరంగా ఎక్కువ మేలు జరుగుతుంది శరీరక మానసికంగా క్రికెట్ ఆడటం వల్ల చాలా ఉపయోగాలున్నాయి ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.భజరంగ్ యూత్ వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం క్రికెట్ ప్రారంభోత్సవంనీ ఇలాగనే



కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో భజరంగ్ యూత్ వారు ఆహ్వానం మేరకు తొర్రూర్ సిఐ జగదీష్, తొర్రూర్ ఎస్సై ఉపేందర్, బేడ (బుడగ) జంగం సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిర్పటి వేణు, శ్రీరామ్ దళ్ ధర్మ జాగరణ అధ్యక్షులు కిన్నెర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# సైన్స్ తోనే సమగ్రాభివృద్ధి



### - చెకుముకి విజేతలకు బహుమతులు ప్రధానం
### - తహాశిల్దార్ సైదులు

మరిపెడ,నవంబర్ 07,మేజర్ న్యూస్(సూర్య):జన విజ్ఞాన వేదిక ప్రతి ఏటా నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా పాఠశాల స్థాయిలో నిర్వహించే చెకుముకి టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ లో మండల తహాశిల్దార్ డి. సైదులు,మున్సిపల్ కమీషనర్ కె.నరేష్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ.అనంత రావు,జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు బయగాని రామ్మోహన్ సంయుక్తంగా ఆవిష్కరించి పాఠశాల స్థాయి పోటీలను ప్రారంభించారు.ఈ సంధర్భంగా జరిగిన కార్యక్రమంలో తహశిల్దార్ సైదులు మాట్లాడుతూ సైన్స్ తోనే సమగ్రాభివృద్ధి కలుగుతుందని,శాస్త్రీయ దృక్పథంను ప్రజలు అలవర్చుకొవాలని,మూఢ నమ్మకాలు,అంధ విశ్వాసాల నిర్మూలనకు ప్రజలందరు కృషి చేయాలని అన్నారు.కమీషనర్ నరేష్ రెడ్డి మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ప్రజలలో చైతన్యం కల్గిస్తుందని,విజ్ఞాన శాస్త్ర ఫలితాలను అందరికి అందిస్తుందని అన్నారు. పాఠశాల ప్రధానోపాధాయులు అనంతరావు మాట్లాడుతూ చెకుముకి పరీక్ష ద్వారా విధార్థులలో సృజనాత్మకత పెరుగుతుందని,అంతర్గత శక్తులు వెలికి తీయబడతాయని అన్నారు. జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు బయగాని రాంమోహన్ మాట్లాడుతూ ప్రజల కోసం సైన్స్,ప్రగతి కోసం సైన్స్,శాంతికోసం సైన్స్,దేశం కోసం సైన్స్, స్వావలంబన కోసం సైన్స్ అనే నినాదాలతో జన విజ్ఞాన వేదిక పని చేస్తుందని,శాస్త్ర ప్రచారం చేస్తూ,ప్రజలలో శాస్త్రీయ ధృక్పదాన్ని పెంపొందింస్తుందని అన్నారు.పాఠశాల స్థాయిలో 8,9,10 వ తరగతి విద్యార్థినీ విద్యార్థులు చెకుముకి టాలెంట్ టెస్ట్ లో పాల్గొనగా, 8వ తరగతి నుండి సాయి చరణ్,9వ తరగతి నుండి స్వాతి 10 వ తరగతి నుండి స్వప్న మండల స్థాయి చెకుముకి పోటీలకు ఎంపికయ్యారు.విజేతలకు జన విజ్ఞాన వేదిక కన్వీనర్ శ్రీశైలం బహుమతి ప్రధానం చేశారు.ఎంపికైన విద్యార్థులు మండల స్థాయిలో జరిగే పోటీలలో నవంబర్ 21, 2024 న పాల్గొంటారు.ఈ కార్యక్రమంలో జెవివి మండల ఉపాధ్యక్షులు జనార్ధనాచారి,కన్వీనర్లు శ్రీశైలం,స్వప్న,రాజకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజేతలకు అభినందనలు తెలియజేశారు.

# ఎన్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ క్యాన్సర్ అవగాహన కార్యక్రమం





మహబూబాబాద్,నవంబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక ఎన్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ ఒకటవ మరియు రెండవ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో ప్రజలు ముఖ్యంగా యువత ఎక్కువగా వేళకి భోజనం చేయక పోవటం మరియు బయటి ఆహారం తినటం వల్ల అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తీరిక వేళల్లో ప్రకృతికి దగ్గరగా మంచి వాతావరణంలో గడపడం వల్ల శారీరకంగా మానసికంగా ఉత్సాహంగా ఉంటామని సూచించారు. ఈ కార్యక్రమానికి వక్తగా విచ్చేసిన ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, మహబూబాబాద్ పాలియేటివ్‌హొ కేర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పెరుమాళ్ళ అనిత మాట్లాడుతూ పురుషులలో ఎక్కువగా నోటి, ఊపిరితిత్తుల క్యాన్సర్ బారిన పడుతున్నారని, దీనికి కారణం పాన్, గుట్కా, సిగరెట్ లాంటి వ్యసనాల బారిన పడడమేనని, స్త్రీలుహొఎక్కువగా రొమ్ము మరియు గర్భాశయ ముఖద్వారహొక్యాన్సర్ బారిన పడుతున్నారని, ఏదైనా అనారోగ్యం కలిగినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా త్వరగా డాక్టర్ ని సంప్రదించాలి అని సూచించారు. పాలియేటివ్‌హొకేర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు మాట్లాడుతూహొక్యాన్సర్ సంబధిత సర్జరీలు జరిగిన తరువాతహొఅవయవాల పని తీరు మారుతుందని, ఫిజియోథెరపీ ద్వారా వాటిని సరిచేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యమమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.శ్రీనివాస్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు శ్రీనివాస్, అన్నపూర్ణ, అధ్యాపకులు డా.సాంబశివరావు, డా.అనిల్ కుమార్, డా.కాశీం షా, డా.సుమలత, డా. ఉపేందర్, డా.ప్రభావతి మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# పాలకవర్గాల ఆర్థిక దోపిడిపై ప్రజాపోరాటాలు

### - 9వ మహాసభలో

### సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్



మరిపెడ,నవంబర్ 07,మేజర్ న్యూస్(సూర్య):పాలకవర్గాల ప్రజలను పీల్చి పిప్పిచేస్తూ రాజకీయ ఆర్థిక దోపిడీకి గురి చేస్తున్నాయని, వాటిని ఎండగట్టి ప్రజా పోరాటాల వైపు ప్రజలను మళ్లించి ప్రజా ఉద్యమాన్ని నిర్వహించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని గుండెపూడి గ్రామంలో 9వ మహాసభ కామ్రేడ్ సీతారామ ఏచూరి నగర్,కామ్రేడ్ తూము మల్లయ్య ప్రాంగణంలో జిన్నా లచ్చయ్య అధ్యక్షతన ఘనంగా జరిగింది.ఈ మహాసభలకు ముందుగా పార్టీ జెండాను సీనియర్ నాయకులు పుల్లూరు దేవయ్య ఎర్రజండాను ఎగర వేచేశారు.అనంతరం పార్టీ ఉద్యమంలో పనిచేసీ అమరులైన అమరవీరులకు సంతాపం తెలిపి వారికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభ కు ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, నిర్మాణ బాధ్యతలు అలవాల వీరయ్య తో కలిసి జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకుండా పాలక ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని ఆయన ఎద్దేవ చేశారు. గత పది ఏళ్ల నుండి కేంద్రంలో పాలిస్తున్న నరేంద్ర మోడీ ప్రజల కష్టాలను తీర్చకపోగ, కొన్ని మత సంస్థలకు వంత పాడుతూ జపం చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇన్ని నెలల కాలంలో నిరుద్యోగులకు ఏమిచ్చిందని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఊరూరా తలంబ్రాల బియ్యం పంపించి ప్రజల మనోభావాలను చదరగొట్టిన బిజెపి చివరికి అయోధ్యలో చిత్తుగా ఓడిపోయిందని గుర్తు చేశారు. భారతదేశ ఆర్థిక సంపదను సంపన్న వర్గాలకు తాకట్టు పెడుతున్నారని. దేశ సంపదను దోచుకొని దాచుకున్న వారికి కొమ్ము కాస్తూ వారికి రక్షణ వలయంగా నరేంద్ర మోడీ ఉన్నారన్నారు. భారతదేశ ఆర్థిక సంపదను దోచుకున్న అంబానీ, ఆదానీల ఆస్తులు రోజురోజుకు పెరుగుతున్నాయి అన్నారు. 14 లక్షల కోట్ల నుండి40 లక్షల కోట్ల రూపాయల ఆదాయం ప్రజలకు పన్నుల భారాలు మోపి, పెట్టుబడిదారులకు మాత్రం రాయితీలు ఇచ్చిందని స్పష్టం చేశారు. ఈ దేశంలో పెట్టుబడుదారుల కొడుకు పెళ్ళికి 5500 కోట్లు ఖర్చుపెట్టినట్లు టీవీలు పత్రికలలో చర్చలు జరుగుతున్న, దానిని పాలక ప్రభుత్వం నియంత్రించలేక పోయిందని ఆరోపించారు. మరోపక్క దేశంలో ఆకలి చావులతో రక్తహీన జబ్బులతో మరణాలు పెరుగుతుంటే. పేదరికంతో అలమటిస్తుంటే ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు చేతులెత్తేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలో పేదలకు రక్షణగా కమ్యూనిస్టులు నిలబడాలని కోరారు. శ్రీలంక దేశంలో ఆ దేశ ప్రధాని ఆర్థిక దోపిడీకి పాల్పడగా దేశ ప్రజలు తరిమి తరిమి కొట్టారని పేర్కొన్నారు. ఆ దేశంలో గుర్తింపు లేని కమ్యూనిస్టునీ అధికారంలోకి తీసుకురావడం ప్రపంచ గమనంలో చర్చనీషంగా మారిందన్నారు. అంతేగాక ప్రపంచం మొత్తం కమ్యూనిస్టుల వైపు చూస్తున్నారన్నారు .దేశాలలో కమ్యూనిస్టు దేశాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంటే భారతదేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ విధానాలను అమలు చేస్తున్న నరేంద్ర మోడీ దేశాన్ని అధోగతి పాలు చేశారన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి విధానాలపై ప్రజలు విసిగిపోయారని, అందుచేతనే మొన్న జరిగిన ఎన్నికల్లో 300 సీట్లు గాను 240 సీట్లు కే పరిమితమైందని తెలిపారు. ఈ దేశంలో లౌకిక ప్రజాస్వామ్య వాదులంతా ఐక్యమై మతతత్వ బిజెపి విధానాలను ఎండగట్టాలని కోరారు. రాష్ట్రంలో ఎన్నో ఆశలతో ప్రభుత్వాన్ని ప్రజలు అధికారంలోకి తీసుకురాగా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఆశలతో రేవంత్ రెడ్డి ప్రజలను ఉరిస్తున్నారని అన్నారు.రానున్న కాలంలో ప్రజా వ్యతిరేక విధానాలకు ఎండగట్టి ప్రజా పోరాటాలు నిర్వహించడానికి మహాసభలు దోహదపడతాయని పిలుపునిచ్చారు. జిల్లాలో ఇప్పటికే 151 శాఖ సమావేశాలు పూర్తి చేసుకొని, దాదాపుగా అన్ని మండల మహాసభలు ముగింపు దశలో ఉన్నట్లు వివరించారు. భవిష్యత్తులో నిర్వహించే పోరాటాలను ఈ మహాసభ ద్వారానిర్ణయించబడు తుందన్నారు.ఈ సమావేశంలోఖమ్మం జిల్లా నాయకులు నవీన్ రెడ్డి, తిరుమలాయపాలెం మండల కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్, ఖమ్మం అర్బన్ మండల కార్యదర్శి బత్తిని ఉపేందర్, సిపిఐ (ఎం) మరిపెడ మండల నాయకులు దుండి వీరన్న,బాణాల రాజన్న, నందిపాటి వెంకన్న, కందాల రమేష్, గుండగాని మధుసూదన్, బోడపట్ల రాజశేఖర్, షరీఫ్, అల్లి శ్రీనివాస్ రెడ్డి, మౌలానా, కొండ ఉప్పలయ్య, మరిపెడ (బంగ్లా)టౌన్ కార్యదర్శి దొంతు సోమన్న, పాల్వాయి దుర్గయ్య, అనంతచారి,వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు వీరంకులు,పుల్లూరు దేవయ్య, దొంతు మమత, జిన్న మాధవి,ఎల్లమ్మ, శైలజ, పద్మ, ప్రియాంక, ఏకమ్మ, తదితరులు ఉన్నారు.

# బిఎన్ఆర్కెఎస్ రాష్ట్ర సమావేశంలో జిల్లా నాయకులు



వరంగల్ ప్రతినిధి నవంబర్7 మేజర్ న్యూస్(సూర్య)భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల ఐలన్న ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి జనరల్ బాడి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కార్మిక నాయకులు పాల్గొన్నారు.సంఘం విధి విధానాలు,కార్మిక ఐక్యత పై పలు విషయాల ను చర్చించారు. కార్మికుల పట్ల ప్రభుత్వం చేస్తున్న కుట్ర పూరితమైన విధాలను మార్చుకోవాలని హెచ్చరించారు. అలాగే వెల్ఫేర్ బోర్డు చైర్మన్ ను నియమించకుండ ఇన్స్ రెన్సున్ లను ప్రైవేట్ కంపెనీలకు అప్పచెప్పడం మానుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్మికుల సంక్షేమ పథకాలు రెట్టింపు చేసి వారిని ఆదుకోవాలని రాష్ట్ర కమిటీ సమక్షంలో తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి తాటికొండ మధు,రాష్ట్ర కార్యదర్శి పంకెర్ల కుమారస్వామి,రాష్ట్ర ప్రచార కార్యదర్శి,వరంగల్ ఇంచార్జి వేములకొండ సంపత్, రాష్ట్ర నాయకులు దొడ్డి కొమురయ్య,సారయ్య,వరంగల్ జిల్లా అధ్యక్షులు చిలువేరు రాజేందర్,ఇతర జిల్లాల అధ్యక్షులు వాతాళ యాదగిరి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నాస్ పరీక్షలను జాగ్రత్తగా నిర్వహించండి

### జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్



కొత్తగూడ నవంబర్ 07 (మేజర్ న్యూస్ (సూర్య)ప్రభుత్వ పాఠశాలలలో చదివే 3,6,9తరగతులుచదివేవిద్యార్థుల కోసం నిర్వహించే నేషనల్ అచీవ్ మెంట్ సర్వే (నాస్ )పరీక్షలను జిల్లాలో పక్టబందిగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖధికారి రాజేశ్వర్ అన్నారు. కొత్తగూడ మండలంలోని వెలుబెల్లి, పోలారం కేజీబీవీ , కొత్తగూడ ప్రాథమికోన్నత పాఠశాల పాఠశాలలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. కేజీబీవీ పోలారం పాఠశాలలో ప్రత్యేకంగా పదో తరగతి విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అనంతరం నాస్ మాదిరి పరీక్ష పత్రాలను ఐ ఎఫ్ పి పానల్ ద్వారా 6, 9 తరగతులకు వివరించారు. డిసెంబర్ నెల 4న జరిగే నాస్ మెయిన్ పరీక్షల్లో ఇప్పటి నుండే విద్యార్థులను సంసిద్ధులను చేయాలనీ సూచించారు. ఇప్పటి వరకు 3 మాక్ టెస్టులు నిర్వహించారు. రేపు 8న పాఠశాలల్లో నిర్వహించే నాల్గవ నాస్ మాక్ టెస్ట్ చివరిది. కాబట్టి విద్యార్థుల ప్రతిభ పత్రాలను రికార్డులను నిర్వహించాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఏ ఎం ఓ ఆజాద్, ఎం.ఈ. ఓ గుమ్మడి లక్ష్మీ నారాయణ, సి. ఆర్పీ ఉపేందర్ పాల్గొన్నారు.

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెక్కిముకి టాలెంట్ టెస్ట్

### -ప్రధానోపాధ్యాయులు పి వేణుమాధవ్ రెడ్డి



దంతాలపల్లి నవంబర్07 (సూర్యమేజర్ న్యూస్):మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ పాఠశాల నందు శుక్రవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వేణుమాధవ్ రెడ్డి తెలియజేసారు చెకుముకి క్వశ్చన్ పేపర్ ఓపెన్ చేసి విజ్ఞాన శాస్త్ర గొప్పతనాన్ని విజ్ఞాన శాస్త్రం వల్ల కలిగే లాభాలను విద్యార్థులకు తెలియజేశారు విద్యార్థులకు సైన్స్ మెలకువలతో పాటుసైన్స్ గొప్పతనం తెలియజేయడం కోసం జన విజ్ఞాన వేదిక గత 20 సంవత్సరాలుగా చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తోందని తెలియజేశారుఈ కార్యక్రమం లో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయిని శ్రీదేవి మేడం సైన్స్ ఉపాధ్యాయ ఉపాధ్యాయులు మంజుల,రమేష్, సాధిక్ అలీ,వేణుగోపాల్, కవిత, అలీ అసగర్,రవి రజినీదేవి అందరూ పాల్గొన్నారు

# మృతుడి కుటుంబానికి పరామర్శ



### నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్

### తక్కల్లపల్లి రవీందర్ రావు



ఖానాపూరం నవంబర్ 07,సూర్య మేజర్ న్యూస్ అశోకనగర్ గ్రామనికీ చెందిన సయ్యద్ హుషేన్ మరణించగా వారి మృతదేహం చూసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తక్కలపల్లి రవీందర్ రావు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులుఎల్ది శ్రీనువాస్ గౌడ్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపని అయోధ్యనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్నా, కర్ల రాజేందర్ మాజి వార్డ్ మెంబార్ పొనుగోటి ప్రవీణ్, బీసీ సెల్ అధ్యక్షులు ,కదూర్ సారయ్య బొంపెల్లి అనిల్,వేంపల్లి సాయి సమ్మద్ రహీం ఖహీం జాడి కిరణ్ ఓడపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పాఠ్యపుస్తకాల పంపిణీ డిస్ట్రిక్ట్ మేనేజర్ గా చీకటి వెంకట్రాం నర్సయ్య



కేసముద్రం,నవంబర్ 7, మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ ప్రభుత్వ ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ మహబూబాబాద్ జిల్లా మేనేజర్ గా కేసముద్రం విలేజ్ జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాం నరసయ్య గురువారం విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కొత్త జగన్మోహన్ రెడ్డి నుండి బాధ్యతలు స్వీకరించారు. కొత్త జగన్మోహన్ రెడ్డి పదవీ విరమణ అనంతరం అట్టి స్థానంలో చీకటి వెంకట్రాం నర్సయ్య ను నియమిస్తూ మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు.

# చిన్నారి శస్త్ర చికిత్సకు ఆర్థిక సహాయం

**మానవత్వం చాటుకున్న వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్**
**సహాయం చేయడానికి ముందుకు వస్తున్న పలువురు**
**సోషల్ మీడియా వేదికగా స్పందిస్తున్న దాతలు**
**ప్రాణాలు కాపాడుతున్న తీరును**
**చూసి నగర ప్రజల అభినందనలు**



వరంగల్ ప్రతినిధి నవంబర్7 మేజర్ న్యూస్(సూర్య)సాయం చెయ్యాలనే ఆలోచన, సంకల్పం మనసులో ఉంటే సమస్య ఏ రూపంలో ఉన్నా సమాధానం దొరుకుతుంది.ఒక్క అడుగు ఎవరైనా ముందుకు వేసి దారి చూప గలిగితే అనేక మంది వారిని చూసి చైతన్యవంతులు అవటం సత్యం.ఒక చిన్నారికి వచ్చిన వ్యాధి పెద్దది కానీ చిన్నారి తండ్రి ఆర్థిక స్థాయి చిన్నది విల విల లాడుతున్న ఆ తండ్రి కోసం వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ మార్గ దర్శకుడు అయ్యి మానవత్వం చాటుకున్నారు.పాప ఆసుపత్రి ట్రీట్మెంట్ కోసం వేసిన ఒక్క అడుగుతో అనేక మందిని కదిలించాడు.చిన్నారికి చేసిన చిన్న చిన్న సాయంతో పెద్ద మనసులు అని నిరూపించారు. ఒక పిలుపుతో స్పందించిన వారి మానవత్వానికి సలాం అని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వరంగల్ తహసిల్దార్ మాట్లాడుతూ ఏ సహాయానికి అయినా ఎవరో ఒకరు ముందుకు రావాలని నాయకత్వం వహించాలన్నారు. భూపాలపల్లిలో తహసీల్దార్గా పని చేసిన సమయంలో అక్కడి వారితో మంచి అనుబంధం ఉందని ఆ అనుబంధం ఒక గొప్ప దాతృత్వానికి కారణం అయింది. ఫోన్ ద్వారా విషయం తెలిసిన వెంటనే స్పందించి పాప వైద్య ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలు అందించానని అంతే కాకుండా తానే స్వయంగా 250 మందికి మెసేజ్ పంపించగా, దాతలు పెద్ద ఎత్తున స్పందించి రూ.3,20,000 విరాళంగా అందజేశారు.ఒక్క పిలుపుతో చాలా మంది స్పందించి మానవత్వం ఇంకా మనిషిలో ఉందని ఈ ఘటన నిరూపిస్తున్నది.కాగా ఈ సోమవారం సాయంత్రం తహసీల్దార్ ఇక్బాల్ స్వయంగా ఆసుపత్రికి వెళ్లి చిన్నారి మోహన్ ప్రియ తండ్రి యుగేంద్రాచారి కి సహాయం అందజేశారు.కోట్లు ఉన్నవాళ్లు కోటీశ్వరులు కాదని భూపాలపల్లిలో పనిచేయడం వల్ల అక్కడి వారితో ప్రత్యేక అనుబంధం,అభిమానం ఉందని కోట్లు ఉన్నవారు కోటీశ్వరులు కాదని మంచి మనసున్న వారు కోటీశ్వరులనే సిద్ధాంతాన్ని తాను నమ్ముతానని పేర్కొన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కాసింపల్లి గ్రామానికి చెందిన పూసల యుగేంద్రాచారి కూతురు మోహన ప్రియ లివర్ ఇన్ ఫెక్షన్ తో హైదరాబాద్ రెయిన్ బో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఇక్బాల్ చేసిన సాయం ఈ జన్మలో మరిచిపోమని, గొప్ప మనసు ఉన్న వారికి ఎం చేసినా ఋణం తీర్చుకోలేమని యుగేంద్రాచారి అన్నారు. ప్రస్తుతం పాపకు ఉన్న వెంటిలేటర్ ను తొలగించారనీ, పాప వైద్యానికి సహ కరిస్తున్నారని వైద్యులు తెలిపారు. ఇంకా ఎవరైనా దాతలు స్పందించి పాప వైద్య ఖర్చులకు సహకరించాలని తహసీల్దార్ ఇక్బాల్ కోరారు.ఇలా సోషల్ మీడియా వేదికగా వస్తున్న పేదవారి బాధలను,కష్టాలను చూసి స్పందిస్తూ పసి ప్రాణాలను కాపాడుతున్న దాతలను చూసి నగర ప్రజలు,పలువురు వారిని అభినందిస్తున్నారు.

## స్వామి వివేకానంద గృహ నిర్మాణ కార్మిక సంఘము డివిజన్,మండల కమిటీ ఎన్నిక




కాజీపేట నవంబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట భవన కార్మికుల కార్మిక నాయకులు కాజీపేట మీడియా పాయింట్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ ఇమ్మడి బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాజీపేటలోని విష్ణుపురి వాటర్ ట్యాంక్ కార్మిక అడ్డా కు కాజీపేట డివిజన్ నూతన కమిటీని ఎన్నుకొనుటకు గాను భవన నిర్మాణ రంగాల కార్మికులు తీర్మానించడం జరిగింది. కాజీపేట డివిజన్ కు సంబంధించి చుట్టు ప్రక్కన గ్రామాల సంఘం అధ్యక్షులు అధ్యక్ష కార్యదర్శులు నవంబర్ 10వ తేదీన పనులకు వెళ్లకుండా కార్మికులను అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక తీర్మానానికి రావాలని, కార్మికుల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా అందరం కలిసికట్టుగా పనిచేసుకోవాలని తెలియజేయడం జరిగింది. కావున, నవంబర్ 10వ తేదీన మేస్త్రీల దగ్గర పనిచేసే కార్మికులు కాజీపేట వాటర్ ట్యాంక్ అడ్డా కు వచ్చి కార్మికుల ఐక్యత చాటుకోవాలని, కార్మికులను కోరడమైనది. ఈ కార్యక్రమం వరంగల్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఇమ్మడి బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేలు సారంగపాణి, రాష్ట్ర కార్యదర్శి జేరిపోతుల దేవేందర్, మాజీ అధ్యక్షులు సాంబయ్య, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నగర బోయిన సాయి, ఉపాధ్యక్షులు జేరిపోతుల సారంగపాణి, కార్యదర్శి రాజారపు స్వామి, కుంచాల ఐలయ్య, ఎర్ర రాజు, ఆర్ రాజయ్య, చిట్టి అశోక్, నాగపూర్ బిక్షపతి, ఎన్ సునీల్, రాజు, తిప్పారపు రాజు, గండు సత్యం, ఆంజనేయులు, వెంకటరావు, శ్రీనివాసులు, బొందీయాలు, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా భవాని ప్రత్యేక పూజల పట్టు వస్త్రాలు, కలశాన్ని సమ్మి గౌడ్ కు అందజేత



కేసముద్రం,నవంబర్ 7, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం తాళ్ల పూసపల్లి గ్రామం లో యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా భవాని మాతా దేవి ప్రత్యేక పూజల్లో తొమ్మిది రోజులపాటు ఉన్న కలశాన్ని,ప్రతిరోజు అమ్మవారి అలంకరణలో భాగంగా ఉన్న పట్టు వస్త్రాలను తాళ్లపూసపల్లి యువత సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు,కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కు గురువారం అందజేశారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ.. ఆ దుర్గామాత పూజలతో వర్ధిల్లిన పట్టు వస్త్రాలు, కలశం యంగ్ స్టార్ యూత్ నాకు అందే విధంగా చూసిన దుర్గామాతకు, యంగ్ స్టార్ యూత్ సభ్యులందరికీ నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి అశోక్,రవి, పబ్బతి ప్రశాంత్ గౌడ్, యంగ్ స్టార్ యూత్ సభ్యులు శీలం రాములు, తీగల శ్రీనివాస్,వల్లాల రాజేందర్,వల్లాల శ్రావణ్, వంగ సురేందర్, మెంచు మునేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనసంద్రమైన తొర్రూరు





**ముఖ్య అతిథిగా సమాచార**
**గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి**
**తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ గా**
**హనుమాండ్ల తిరుపతిరెడ్డి**



తొర్రూర్ నవంబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య) తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా హనుమండ్ల తిరుపతి రెడ్డి ప్రమాణ స్వీకారంచేస్తునట్లు సమాచార గృహ నిర్మాణ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.గురువారం తొర్రూరుమండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లోఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికిఅతిథులుగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్,మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళినాయక్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన హనుమాన్ల తిరుపతిరెడ్డిని,వైస్ చైర్మన్ బట్టునాయక్ డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారంచేయించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజ ల కు అన్ని విధాలఆదుకుంటామని విద్య వైద్యం ఆసరాపెన్షన్ స్మార్ట్ కార్డు లు తాగునీరు కరెంట్ రైతుబంధు రోడ్లు అన్ని విధాలా ప్రజారంజకపాలన సియం రేవంత్ రెడ్డి సహకారంతో పాలన కోనసాగిస్తామనిఅన్నారు. ప్రజలకుఇచ్చిన హామీలను ఇప్పటికే ఐదు పథకాలు అమలు చేశామని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.ఝాన్సీ రెడ్డితోకలిసి యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వంఅనిఅన్నారు. రైతులకుమేలుచేయుటలో ముందుంటామని అన్నారు. నియోజకవర్గంలో సమగ్ర సర్వే ప్రారంభమైందనిఅధికారులకు ప్రజలు సమాచారం అందించి సహకరించాలని కోరినారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్య నాయక్ తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి కుర్రోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్ తొర్రూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ రాజశేఖర్ మున్సిపల్ కౌన్సిలర్లు భూసాని రాము తూనం రోజా ప్రభుదాస్ నర్కుటి గజానంద్ దొంగరి రేవతి శంకర్ బిజ్జాల మాధవి అనిల్ కుమార్ పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ తూనం శ్రవణ్ కుమార్ రాయపర్తి పెద్దవంగర మండల అన్ని గ్రామాల అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలి




### రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

దంతాలపల్లి,నవంబర్ 07 (సూర్యమేజర్‌న్యూస్):దంతాలపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్,డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని, కేంద్రాలలో మౌలిక వసతులు త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, సౌకర్యాలు కల్పించాలని,సన్నరకం, దొడ్డు రకం, కేంద్రాలలో రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తూ కొనుగోలు చేపట్టాలని, రైతు యొక్క ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, తదితర అంశాలను ఆన్లైన్లో వెంటనే నమోదు చేయాలని సూచించారు, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు మ్యచ్చుర్, వచ్చే విధంగా ఎలా చర్యలు తీసుకోవాలో అవగాహన కల్పించాలన్నారు, ప్రభుత్వ సూచనల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సెంటర్ నిర్వాహకులు నిర్వహించాలని ఆదేశించారు

## ఈ నెల 9 నుంచి ఇంటింటి సమగ్ర సర్వే ప్రారంభం



### డీపీవో నాగపూరి స్వరూప

స్టేషన్ ఘనపూర్, నవంబర్7,మేజర్ న్యూస్(సూర్య):ఈ నెల 9 శనివారం నుంచి ఇంటింటి సమగ్ర సర్వే ప్రారంభమవుతుందని డీపీవో నాగపూరి స్వరూప అన్నారు.సమగ్ర సర్వేలో బాగంగా అధికారులు ఇంటింటికి స్టిక్కర్లు వేస్తున్న క్రమంలో గురువారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం,అక్కపల్లి గూడెం,రాఘవాపూర్, చాగల్లు,స్టేషన్ ఘనపూర్ గ్రామాలను డీపీవో సందర్శించి స్టిక్కరింగు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 75 శాతం ఇంటింటికి స్టిక్కరింగు పూర్తయిందని తెలిపారు. శుక్రవారం వరకు మిగిలిన 25 శాతం పూర్తి చేయడం జరుగుతుందన్నారు.ప్రతి రోజు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఇతర సిబ్బంది మధ్యాహ్నం నుంచి ఉపాధ్యాయ సిబ్బంది ఇంటింటికి స్టిక్కర్లు వేయాలని సూచనలు చేశారు.తహసిల్దార్ కు కొన్ని గ్రామాలుఎంపీడీఓ కు కొన్ని గ్రామాలు,ఎంపీవో కు కొన్ని గ్రామాలు కేటాయించి వారిపై మండల స్పెషల్ ఆఫీసర్ గా తాను పరిశీలన చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.



అనంతరం సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తదుపరి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో జిల్లాకలెక్టర్ వీడియో కాన్ఫరెన్సులో పాల్గొనడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయశ్రీ,ఇరిగేషన్ ఏఈ యాసర్, ఎంపీవో నర్సింగరావు, పంచాయతి కార్యదర్శి తిరునగరి శ్రీకాంత్,ఏదునూరి సత్యనారాయణ, చుక్క లింగయ్య, అవినాష్,అనురాధజూనియర్ అసిస్టెంట్,శ్రీనివాస్, మంజుల, సూపర్వైజర్లు కంప్యూటర్ ఆపరేటర్ నాగరాజు, ఎన్యుమారేటర్లు తదితరులు పాల్గొన్నారు.

### సమగ్ర సర్వేలో ప్రతి ఒక్కరు సహకరించాలి

#### పంచాయతీ కార్యదర్శి అంజాద్ అలీ



తొర్రూరు నవంబర్7మేజర్ న్యూస్(సూర్య) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సమగ్ర సర్వే నవంబర్ 6 నుంచి 21 వరకునిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు సమగ్ర సర్వేలో సహకరించాలనిపంచాయతీ కార్యదర్శిఅంజద్ అలీ అన్నారు.గురువారం మండలంలోని గుర్తూరు గ్రామంలోజరుగుతున్న సమగ్ర సర్వేనుపంచాయతీ కార్యదర్శి అంజద్ అలీ పరిశీలించిమాట్లాడుతూఈ సమగ్ర సర్వేలోఅడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సింగరం కుమార్,గ్రామస్తులు సింగరం శ్రీనివాస్,సింగరంకిరణ్ కుమార్,రచ్చ కుమార్,వెంకటేశ్వర్లు,సింగరం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

### చెకుముకి టాలెంట్ టెస్ట్ ప్రశ్నా పత్రాన్ని విడుదల చేసిన

#### ఎంఈఓ కాలేరు యాదగిరి



కేసముద్రం,నవంబర్ 7, మేజర్ న్యూస్ (సూర్య):జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వల లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ ప్రశ్నపత్రాన్ని ఎంఈఓ కాలేరు యాదగిరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 8,9,10వ, తరగతులకు పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ యాదగిరి మాట్లాడుతూ.. విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచు కోవాలని,మూఢనమ్మకాలు, చేతబడులు విడనాడాలని, సైన్స్ తో విద్యార్థులు అభివృద్ధి పథంలో నడిచినప్పుడు గ్రామాలలో ఇలాంటి సంఘటనలు రూపు మాపచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్, ఉపాధ్యాయులు.ఆర్ ఏకాంబరం,బి సత్యనారాయణ,వి నాగేందర్, ఎం.యాకంబ్రం, బాల్ శివ రెడ్డి, ఆర్ బిక్షపతి, ఎం శ్రీనివాస్, రాజేంద్ర చారి,కే రాములు, రాము, జుబేర్ అల్లి, పార్వతి,కొప్పుల శంకర్ , నాగరాజు,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

### నాటు సారాయి కేంద్రాలపై దాడులు నిర్వహించిన పోలీసులు

#### 10 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకొని మూడు కేసులు నమోదు



వర్దన్నపేట.నవంబర్07(మేజర్ న్యూస్ సూర్య)వర్ధన్నపేట పరిధిలోని రాయపర్తి మండలంలోని జిల్లా ప్రోహిబిషన్&ఎక్సైజ్ ఆఫీసర్ శ్రీ మురళీధర్ అదేశనుసారం జయరాం తండ,సుభాష్ తండ ,జ్జేతురాం తండ గ్రామ పరిసరాలలో నాటు సారాయి కేంద్రాలపై దాడులు నిర్వహించి మూడు కేసులు నమోదుచేసి 10 లీటర్ల నాటు సారాయి స్వాధీన పరచుకుని 850 లీటర్ల బెల్లం పానకం ధ్వంసము చేయననినది ఇట్టి దాడులలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ స్వరూప ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ సరిత, మరియు సిబ్బంది టీ వెంకటేష్, , పి రమేష్ బాబు , సిహెచ్ రమేశ్ బాబు మరియు వంశి, పాల్గొనైనది

## మంత్రి పొంగులేటిని కలిసిన ఓరుగల్లు రియల్ ఎస్టేట్ ప్రతినిధులు



వర్ధన్నపేట.నవంబర్07(మేజర్ న్యూస్ సూర్య)నాన్ లేఅవుట్ ప్లాట్లు రిజిస్ట్రేషన్స్ చేయాలని వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ , రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసి వినతి పత్రం ఇచ్చిన ఓరుగల్లు రియల్ ఎస్టేట్ ప్రతినిధులు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ మీ యొక్క సమస్య ప్రభుత్వం దృష్టిలో ఉన్నదని 15 రోజులలో పరిష్కారం చేస్తానని వారు హామీ ఇచ్చినారు. ఈ సందర్భంగా ఓరుగల్లు రియల్ ఎస్టేట్ ప్రతినిధులు మాట్లాడుతూ రెవెన్యూ మరియు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలిసి తమ సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పించిన వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు కి ప్రత్యేక కృతజ్ఞతలులి తెలిపినారు. ఈ కార్యక్రమం లో 56 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంకా హరిబాబు గారులి మరియు ఓరుగల్లు రియల్ ఎస్టేట్ ప్రతినిధులు సూరం సర్వేశ్వర్ రెడ్డి, లావుడ్యా రాజు, పొన్నం రమేష్ గౌడ్, చింత రమేష్ గౌడ్, పల్నాటి ప్రవీణ్, రాజేష్ నాయక్, శ్రీకాంత్, బూర్ల శ్రీను, తిరుపతి, మురళి, దుర్గా రావు తదితరులు పాల్గొన్నారు.

# భువన్ యాప్ ద్వారా వేగం పెంచండి




### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ఎల్ఆర్ఎస్ భువన్ అప్ ట్రేడ్ వసూళ్ల పురోగతిపై సమీక్ష

వరంగల్ ప్రతినిధి నవంబర్7 మేజర్ న్యూస్(సూర్య)భువన్ యాప్ ద్వారా అసెస్మెంట్‌ల నమోదులో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు.గురువారం క్యాంపు కార్యాలయంలో ఎల్ఆర్ ఎస్ భువన్ ఆప్ ట్రేడ్ వసూళ్ల పురోగతిపై ఉన్నతాధికారులతో కమిషనర్ సమీక్షించి వేగవంతంగా పూర్తి చేయుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిని ఇన్చార్జి సిటీ ప్లానర్ ను అడిగి తెలుసుకున్న కమిషనర్ ఇప్పటివరకు ఎంత శాతం పూర్తి చేశారని కొనసాగుతున్న విధానం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ట్రేడ్ వసూళ్లకు సంబంధించి సూచించిన లక్ష్యాలను చేరుకోవాలని ఇందుకోసం శానిటేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సాధించి వసూళ్లు జరిగేలా చూడాలని ఈ సందర్భంగా కమిషనర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా,ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్,డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి,ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్,టి ఓ బిర్రు శ్రీనివాస్,ఈ ఈ లు మహేందర్,సంతోష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

రాయపర్తి నవంబర్ 7 (మేజర్ న్యూస్ సూర్య) జిల్లా ప్రోహిబిషన్ & ఎక్సైజ్ ఆఫీసర్ శ్రీ మురళీధర్ గారి అదేశనుసారం ప్రొహిబిషన్& ఎక్సైజ్ స్టేషన్ వర్ధన్నపేట పరిధిలోని రాయపర్తి మండలంలోని జయరాం తండ,సుభాష్ తండ ,జ్జేతురాం తండ గ్రామ పరిసరాలలో గురువారం గుడుంబా నాటు సారాయి కేంద్రాలపై దాడులు చేశారు ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మూడు కేసులు నమోదుచేసి 10 లీటర్ల నాటు సారాయి స్వాధీన పరచుకుని 850 లీటర్ల బెల్లం పానకం ధ్వంసము చేయననినది ఈ సందర్భంగా ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీమతి స్వరూప మాట్లాడుతూ పచ్చని సంసారాలలో చిచ్చు పెడుతున్న నాటు సారా గుడుంబా ఎవరైనా తయారుచేసిన విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవు అన్నారు ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ సరిత, మరియు సిబ్బంది టీ వెంకటేష్, , పి రమేష్ బాబు , రమేశ్ బాబు మరియు వంశి, పాల్గొనైనది

# కళా జాగృతి ఆధ్వర్యంలో ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలను నిర్వహించిన పోలీసులు





వర్ధన్నపేట.నవంబర్07(మేజర్ న్యూస్ సూర్య)వర్ధన్నపేట పోలీసు ఆధ్వర్యంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ వరంగల్ ఆదేశాల మేరకు కళా జాగృతి బృందం చే కొత్తపల్లి గ్రామంలో కార్యక్రమం ఏర్పాటు చేసి గ్రామంలోని ప్రజలకు సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, రైతు ఆత్మహత్యలు, గంజాయిరాహిత సమాజం, బాల్య వివాహాలు మరియు 100 డయల్ యొక్క ప్రాముఖ్యత ల గురించి కళా రూపంలో వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు